PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

సోమవారం 12-01-2026 | పేజీలు : 8 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 132 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

## మేకార్తి సీఈఓ కు ఘన సన్మానం




రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని యాదవ సంఘం భవన్‌లో తెలంగాణ రాష్ట్ర మే కార్తి దినపత్రిక సీఈఓ ఎం. శ్రీనివాస్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు మెంగని రాజు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ కేటీఆర్ యువసేన రాష్ట్ర అధ్యక్షుడు మెంగని మనోహర్, బీసీ జాతీయ యూత్ ఉపాధ్యక్షుడు శీలం స్వామి పాల్గొని మాట్లాడారు.వారు మాట్లాడుతూ మే కార్తి దినపత్రికను మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. తమ కుల బాంధవుడు ఈ స్థాయికి చేరుకొని పత్రికను నడిపించడం ఎంతో గర్వకారణమని తెలిపారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం, మున్నూరు కాపు సంఘం నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ దుర్గగుడిలో పాలపై వివాదం.. విచారణకు ఆదేశించిన ఈవో



విజయవాడ: మరో వివాదంతో విజయవాడ దుర్గగుడి వార్తల్లో నిలిచింది. శ్రీచక్ర అర్చనలో వినియోగించేందుకు తెచ్చిన పాలపై దుమారం రేగింది. ఆవు పాలలో పురుగులు కనిపించడంతో అర్చకులు అర్చనను నిలిపేశారు. టెట్రాప్యాక్ పాలలో పురుగు అంశంపై విచారణకు ఈవో ఆదేశాలు జారీ చేశారు. నిజనిర్ధరణ చేసి నివేదిక సమర్పించాలని వైదిక కమిటీకి బాధ్యతలు అప్పగించారు. ఇవాళ సాయంత్రంలోగా నివేదిక ఇవ్వాలని ఈవో శీనా నాయక్ ఆదేశించారు.

## ఆ ఉద్యోగి సహజీవన భాగస్వామికీ పింఛను.. పరిశీలించాలని కేంద్రానికి కోర్టు ఆదేశం




విశ్రాంత ఉద్యోగి సహజీవన భాగస్వామికీ పింఛను ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని కేంద్రాన్ని దిల్లీ హైకోర్టు ఆదేశించింది. తన సహజీవన భాగస్వామిని, తమ పిల్లలను కూడా కుటుంబ పింఛనులో చేర్చాలంటూ దాఖలైన పిటిషన్ విచారణలో భాగంగా న్యాయస్థానం ఈ ఉత్తర్వులు ఇచ్చింది.

2లో

# 'నేను వైద్యుడిని కాదు.. కానీ, సోషల్ డాక్టర్‌ను': సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్: ప్రజారోగ్య సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రభుత్వ పాలసీలు మెరుగుపరచడానికి వైద్యులతో కలిసి పనిచేసేందుకు సిద్ధమని.. సూచనలు ఇవ్వాలని సీఎం పేర్కొన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు.. వైద్యులు స్వచ్ఛందంగా సీపీఆర్ నేర్పిస్తే చాలా మంది ప్రాణాలు కాపాడగలరని సీఎం అభిప్రాయపడ్డారు.

హైదరాబాద్ హెచ్‌ఐసీసీలో ఇంటర్నేషనల్ కార్డియాలజీ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫెలోస్ ఇండియా కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తాను వైద్యుడిని కాకపోయినప్పటికీ.. సామాజిక రుగ్మతలకు చికిత్స చేసే డాక్టర్‌నని సీఎం వ్యాఖ్యానించారు. వైద్యులు ప్రజలు, సమాజంపై తమ బాధ్యతను ఎప్పటికీ మరచిపోవద్దని సీఎం అన్నారు. వైద్యులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అప్‌గ్రేడ్ చేసుకోవాలని.. అయితే, ప్రజల నాడి పట్టుకోవడం మరిచిపోవద్దని సీఎం సూచించారు. గుండె జబ్బులను నివారించే మిషన్‌లో అందరూ భాగస్వాములు కావాలన్నారు.

2లో



# కులమతాలకు అతీతంగా ఆలోచించాలి:

## వైద్యులతో పవన్ ముఖాముఖి

- మానవతా దృక్పథం: వైద్యులు కేవలం వృత్తిగానే కాకుండా, మానవతా దృక్పథంతో సేవ చేయాలని కోరారు.
- కులమతాలకు అతీతంగా: విద్యావంతులు, ముఖ్యంగా వైద్యులు కులమతాలకు అతీతంగా ఆలోచించి సమాజ శ్రేయస్సు కోసం పాటుపడాలని సూచించారు.
- గిరిజన ప్రాంతాలకు సేవలు: వైద్యులు ఎంత బిజీగా ఉన్నా, నెలలో కనీసం ఒక రోజైనా గిరిజన ప్రాంతాలకు వెళ్లి అక్కడి ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించాలని పిలుపునిచ్చారు.

2లో



## పోలవరం-నల్లమల సాగర్‌కు నిధులివ్వండి: కేంద్రానికి పయ్యావుల వినతి



2లో

## తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తాం: జనసేన

2లో

హైదరాబాద్: రాబోయే తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పార్టీ పోటీ చేయాలని నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన కార్యాచరణ ఇప్పటికే ప్రారంభించినట్లు ఆ పార్టీ వెల్లడించింది.

## హైదరాబాద్-విజయవాడ హైవేపై ఇబ్బందులు రాకుండా చూస్తున్నాం: కోమటిరెడ్డి



హైదరాబాద్: సంక్రాంతి పండగ నేపథ్యంలో హైదరాబాద్-విజయవాడ హైవేపై వాహనాల రద్దీ పెరిగింది. దీంతో జాతీయ రహదారిపై ప్రయాణికులకు ఇబ్బందులు రాకుండా చూస్తున్నామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చెప్పారు. వంతెనల నిర్మాణం జరుగుతున్న చోట యంత్రాలు కూడా తొలగించినట్లు తెలిపారు. ఈ అంశంపై మంత్రి హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడారు.

"నేషనల్ హైవేల డైరెక్టర్‌తో ఇప్పటికే మాట్లాడాను. టోల్‌ప్లాజాల వద్ద రద్దీ పెరిగితే టోల్ వసూలు లేకుండా పంపించాలని చెప్పాం.

# పాలమూరుకు జాతీయ హోదా ఇవ్వాలి:

## కేంద్రాన్ని కోరిన భట్టి విక్రమార్క

- ఐఐఎం : హైదరాబాద్‌లో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఏర్పాటు చేయాలని కోరారు.
- నవోదయ పాఠశాలలు: రాష్ట్రంలోని మిగిలిన అన్ని జిల్లాల్లో కేంద్రీయ మరియు జవహర్ నవోదయ విద్యాలయాలను ఏర్పాటు చేయాలని విన్నవించారు.
- ఎఫ్ఆర్‌బీఎం మినహాయింపు: విద్య, వైద్య రంగాల కోసం వెచ్చించే నిధులను ఎఫ్ఆర్‌బీఎం పరిమితి నుంచి మినహాయించాలని సూచించారు.

దిల్లీ: కేంద్ర బడ్జెట్ తయారీలో రాష్ట్రాలను భాగస్వామ్యం చేయాలని తెలంగాణ ఉపముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క సూచించారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన దిల్లీలో ప్రీ బడ్జెట్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణలోని ప్రధాన ప్రాజెక్టులకు ఆర్థిక సాయం చేయాలని కేంద్రాన్ని భట్టి విక్రమార్క కోరారు. దేశాన్ని 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలనే కేంద్ర లక్ష్యాన్ని భట్టి అభినందించారు. ప్రస్తుతం దేశ జీడీపీలో తెలంగాణ వాటా 5.1 శాతంగా ఉందని.. 10 శాతానికి పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నామని భట్టి తెలిపారు.

పేజి 2లో



## మహిళా ఐఏఎస్‌పై దుష్ప్రచారం దురదృష్టకరం:



2లో

## ఘట్‌కేసర్‌లో రణరంగం..

### పోలీసుల సమక్షంలోనే ఇనుపరాడ్లతో దాడులు



2లో

# సంపాదకీయం

## మహిళా ఓటర్లకు సర్ ఘాతం!

మహిళలకు ఓటుహక్కు అనేది ఒకనాడు విప్లవాత్మక భావన. ఇప్పుడు అది మహిళల ప్రాథమిక మానవ హక్కుగా పరిగణిస్తున్నారు. భారతీయ సమాజంలో సమస్త రాజకీయ కార్యకలాపాలలో మహిళలు భాగస్వాములుగా ఉన్నారు. స్వతంత్ర భారత సార్వత్రక ఎన్నికల చరిత్రలో 2019 ఎన్నికలు ఒక 'నిశ్శబ్ద విప్లవం'గా పేరుపొందాయి. ఆ సార్వత్రక ఎన్నికలలో ఓటువేసిన వయోజనులలో పురుషుల కంటే మహిళలే అధికంగా ఉన్నారు. రాజకీయ క్రియాశీలురుగా భారతీయ మహిళలు ముందంజ వేస్తోన్న ప్రస్తుత తరుణంలో ఓటర్ జాబితాల నుంచి మహిళా ఓటర్ల పేర్లను పెద్ద ఎత్తున తొలగించారు, ఇంకా తొలగిస్తున్నారు. ఏమిటీ వైరుధ్యం? వట్టి వైరుధ్యం మాత్రమే కాదు, అది చాలా క్రూర వైరుధ్యం, సందేహం లేదు. 21వ శతాబ్ది మూడో దశకంలో ఇదెలా సంభవించింది? అని భావి చరిత్రకారులు తప్పక నివ్వెరపోతారు. భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) ఇప్పటికే బిహార్‌లో ముగించిన, ప్రస్తుతం 12 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో అమలుపరుస్తున్న ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)లో ఈ కఠోర వాస్తవం, క్రూర వైరుధ్యం చోటుచేసుకుంటోంది.

రెండో దశ 'సర్'కు సంబంధించి ఉత్తరప్రదేశ్ మినహా, మిగతా రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల గురించిన సమాచారం అందుబాటులో ఉన్నది. మహిళల భాగస్వామ్యంతో దశాబ్దాలుగా ఎన్నికలలో సాధించిన ప్రగతిశీల విజయాలు ఒక్కసారిగా తిరోగమనంలోకి మళ్లాయని ఆ సమాచారం విశదం చేస్తోంది. గత రెండు దశాబ్దాలుగా మహిళా ఓటర్ల నమోదులో గణనీయమైన మెరుగుదల, ఓటుహక్కు వినియోగించుకుంటున్న మహిళల సంఖ్యలో భారీ పెరుగుదల, మహిళా సమస్యలపై రాజకీయ పార్టీలు విశేష శ్రద్ధ చూపడం స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ అద్భుత పురోగతిని పూర్తిగా వెనక్కినెట్టి, మహిళల ఓటింగ్ హక్కుల కోసం మళ్లీ ప్రాథమిక పోరాటం చేయవలసిన అగత్యం 'సర్'తో వాటిల్లనున్నది. భారతీయ మహిళా ఓటింగ్ ప్రభావశీలతకు చారిత్రకంగా రెండు అపకారాలు జరిగాయి, ఇంకా జరుగుతున్నాయి. వాటిలో ఒకటి ఆర్థికవేత్త, సామాజిక తాత్త్వికుడు అమర్త్యసేన్ గుర్తించిన 'తప్పిపోయిన ఆడపిల్ల' దృగ్విషయం. సహజ జనన రేటు ప్రకారం పుట్టవలసిన బాలికల సంఖ్య కంటే పుట్టిన బాలికల వాస్తవ సంఖ్య మధ్య పెద్ద వ్యత్యాసం ఉండడం. రెండోది ఓటుహక్కు ఉన్న మహిళల సంఖ్య చాలా తక్కువగా ఉండడం. ఓటుహక్కుకు అర్హమైన వయస్సు వచ్చిన మహిళలు ఓటర్ జాబితాల్లో ఉండే అవకాశాలు పరిమితంగా ఉండడం. ఇప్పుడు 'సర్' కారణంగా భారతీయ మహిళలకు మూడో అపకారం వాటిల్లుతోంది. ఇప్పటికే ఓటర్ జాబితాలలో ఉన్న మహిళల పేర్లను పెద్ద ఎత్తున తొలగించడం, తొలగించనుండడమే ఈ మూడో అపకారం. పెద్ద ఎత్తున మహిళలు తమ ఓటుహక్కును కోల్పోవడమనేది స్వతంత్ర భారతదేశం ఇంతకు ముందెన్నడూ చూడలేదనడం ఎంతమాత్రం సత్యదూరం కాదు.సంభవించనున్న ఈ క్రూర పరిణామానికి సూచనలు బిహార్ 'సర్'లోనే స్పష్టంగా కనిపించాయి. 'సర్'కు ముందు బిహార్‌లో జెండర్ నిష్పత్తి (జనాభాలో పురుషుల సంఖ్యను స్త్రీల సంఖ్యతో పోల్చడం) ఇలా ఉంది: ప్రతి 1000 మంది పురుషులకు 932 మంది స్త్రీలు మాత్రమే ఉన్నారు. ఓటర్ల జాబితాలో ఈ నిష్పత్తి మరింత తక్కువగా ఉన్నది. ప్రతి 1000 మంది పురుష ఓటర్లకు మహిళా ఓటర్లు 914 మంది మాత్రమే ఉన్నారు. అంటే జనాభాలో తమ వాటా కంటే తక్కువగా ఉన్నారు. జనాభాలో ఉన్న వాటా ఓటర్ల జాబితాలో ప్రతిబింబించి ఉన్నట్టయితే మహిళా ఓటర్ల సంఖ్య 7 లక్షల మేరకు అధికంగా ఉండేది. 'సర్' అనంతరం బిహార్ ఓటర్ల తుది జాబితాలో జెండర్ నిష్పత్తి మరింతగా తగ్గిపోయింది. ప్రతి 1000 మంది పురుష ఓటర్లకు మహిళా ఓటర్లు 890 మంది మాత్రమే ఉన్నారు! మరింత స్పష్టంగా చెప్పాలంటే 'తప్పిపోయిన మహిళా ఓటర్ల' సంఖ్య 7 లక్షల నుంచి 16 లక్షలకు పెరిగింది. బిహార్‌లో ఒక దశాబ్ద కాలంలో జెండర్ నిష్పత్తిలో నమోదైన పెరుగుదల 'సర్'తో తుడిచిపెట్టుకుపోయింది. ఈ తిరోగతి, రాజకీయ భాగస్వామ్యంలో మహిళలు సాధించిన పురోగతి పూర్తిగా నిరర్థకమైపోవడమే కాదూ?

బిహార్‌లో మహిళా ఓటర్ల నమోదులో అవకతవకలు జరిగాయని రెండో దశ 'సర్' సమాచారం ధ్రువీకరిస్తోంది. ఓటర్ల జాబితాలో జెండర్ నిష్పత్తి పడిపోయేందుకు 'సర్' దారితీసిందనేది స్పష్టం. 'సర్' ప్రక్రియ ప్రారంభం కావడానికి ముందు-- రెండో దశ ఆరు రాష్ట్రాల ఓటర్ల జాబితాలలో ప్రతి 1000 మంది పురుషులకు సగటున 979 మంది స్త్రీలు ఉన్నారు. వయోజన జనాభాలో మహిళాల వాటా 985. అంటే ఓటర్ల జాబితాలో స్త్రీల సంఖ్య కొంచెం తక్కువగా ఉన్నది. 'సర్' చూపిన ప్రభావం ఏమిటో చూద్దాం. ముసాయిదా ఓటర్ల జాబితాలో జెండర్ నిష్పత్తి 963కు తగ్గిపోయింది. అంటే ప్రతి 1000 మంది పురుష ఓటర్లకు 963 మంది స్త్రీ ఓటర్లు మాత్రమే ఉన్నారు. ఈ నిష్పత్తిని సంఖ్యల్లోకి మార్చితే 'తప్పిపోయిన మహిళా ఓటర్లు' అదనంగా 23 లక్షల మంది ఉన్నారని విశదమవుతుంది. మరింత స్పష్టంగా చెప్పాలంటే 'సర్' తొలగింపులు పురుష, మహిళా ఓటర్ల విషయంలో సమరీతిలో ఉన్నట్టయితే ముసాయిదా ఓటర్ల జాబితాలో మహిళా ఓటర్ల సంఖ్య 23 లక్షల మేరకు అధికంగా ఉండేది. ఉత్తరప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లకు సంబంధించి జెండర్ వారీగా సమాచారం ఇంకా అందుబాటులో లేదు. ఆ రాష్ట్రాల సమాచారాన్ని కూడా పరిగణనలోకి తీసుకుంటే 'తప్పిపోయిన మహిళా ఓటర్ల' సంఖ్య, బహుశా మరింత అధికంగా ఉంటుందనడంలో సందేహం లేదు. ఇవేగాక, రెండో దశ 'సర్' అమలయిన మిగతా రాష్ట్రాలలో తమిళనాడు, కేరళ కూడా

## 'నేను వైద్యుడిని కాదు..

### కానీ, సోషల్ డాక్టర్‌ను': సీఎం రేవంత్‌రెడ్డి

మొదటి పేజీ తరువాయి

ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ప్రభుత్వం, వైద్యులు కలిసి పనిచేద్దామని సీఎం అన్నారు. నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ కోసం అందరూ కృషి చేయాలని కోరారు. లైఫ్ సైన్సెస్, ఫార్మా, హెల్త్ కేర్ అనుబంధ రంగాల్లో ఆవిష్కరణల కేంద్రంగా హైదరాబాద్ వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. ఆరోగ్య సంరక్షణలో ప్రపంచంలోనే అత్యుత్తమంగా తెలంగాణ ఉండాలని సీఎం ఆకాంక్షించారు.

## ఆ ఉద్యోగి సహజీవన భాగస్వామికీ పింఛను..

### పరిశీలించాలని కేంద్రానికి కోర్టు ఆదేశం

మొదటి పేజీ తరువాయి

పిటిషనర్ 40 ఏళ్లుగా ఒక మహిళతో సహజీవనం చేస్తున్నారు. వారికి సంతానం కూడా కలిగింది. ఈ బంధం ప్రారంభం కావడానికి ముందే అతడు తన భార్య నుంచి విడిగా ఉంటున్నారు. కానీ వారు చట్టబద్ధంగా విడాకులు మాత్రం తీసుకోలేదు. తన భార్య, కుమార్తెను నిర్లక్ష్యం చేస్తూ మరో మహిళతో కలిసి ఉన్నారంటూ 1990లో పిటిషనర్ శాఖాపరమైన దర్యాప్తును ఎదుర్కొన్నారు. దాంతో అతడికి నాలుగేళ్లపాటు జీతంలో కోతపడింది. తర్వాత మరోసారి 2011లో ఇలాంటి క్రమశిక్షణాచర్యలే ఎదురయ్యాయి. తన భాగస్వామి, పిల్లల కోసం దౌత్యపరమైన పాస్‌పోర్టుల విషయంలో తప్పుడు వివరాలు ఇచ్చారని ఉన్నతాధికారులు నివేదికలో వెల్లడించారు. దాంతో నెలవారీ పెన్షన్‌లో 50 శాతం, గ్రాట్యుటీ ప్రయోజనాల్లో కోతపడింది.

కుక్కలకు ఆహారం పెట్టేవారిపై దాడులు శాంతిభద్రతల సమస్యే

పిటిషనర్, ప్రభుత్వ వాదనలను పరిశీలించిన న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. తన భార్య తనతో కలిసి ఉండటం లేదనే విషయాన్ని, మరో మహిళతో సహజీవన బంధాన్ని అతడు దాచిపెట్టినట్టుగా వెల్లడికాలేదని పేర్కొంది. "రికార్డులు స్పష్టంగా ఉన్నాయి. పెన్షన్‌లో కోత పెట్టడంలో ఎలాంటి చట్టబద్ధత కనిపించడం లేదు. తన డిపార్ట్‌మెంట్‌ను మోసం చేయడం ద్వారా పాస్‌పోర్టులను పొందాలనే దురుద్దేశం అతడిలో కనిపించడం లేదు" అని కోర్టు పేర్కొంది. అలాగే పిటిషనర్ తన భాగస్వామి, పిల్లలను కుటుంబ పింఛనులో చేర్చాలంటూ చేసిన అభ్యర్థనను పరిశీలించాలని కేంద్రానికి ఉత్తర్వులు జారీచేసింది

## నీటి విషయంలో గొడవలు పడితే నష్టపోయేది తెలుగు ప్రజల

మొదటి పేజీ తరువాయి

అమరావతి: నీటి విషయంలో గొడవలు పడితే నష్టపోయేది తెలుగు ప్రజలేనని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. రెండు తెలుగురాష్ట్రాలు బాగుండేలా చూడటం తప్పెలా అవుతుందని ప్రశ్నించారు. మిగులు జలాలను సద్వినియోగం చేసుకుంటే రాష్ట్రాలు సుభిక్షంగా ఉంటాయన్నారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో సీఎం మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. రాయలసీమకు నీరందించామనటానికి పట్టిసీమ ప్రత్యక్ష ఉదాహరణ అని గుర్తుచేశారు. ఆ ప్రాజెక్టు ఫలితంగానే ఉద్యానరంగం అభివృద్ధి చెందిందన్నారు. పూర్తిచేయకుండా 2020లోనే నిలిపివేసిన రాయలసీమ లిఫ్ట్‌తో స్వార్థరాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. కేవలం మట్టిపనులు చేసి రూ.900కోట్లు బిల్లులు చేసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రయోజనాలే తమకు ముఖ్యమని, నీటి విషయంలో రాజీపడేది లేదని మరోసారి స్పష్టం చేశారు.జగన్‌కు నాగరికత తెలిస్తే నదుల గురించి దుష్ప్రచారం చేయరని చంద్రబాబు అన్నారు. సింధు నాగరకత ఎలా వచ్చిందో అతను తెలుసుకుంటే మంచిదని హితవు పలికారు. దేశ రాజధాని దిల్లీ సహా ప్రధాన నగరాలు ఎక్కువగా నదీ తీరాల వెంబడి ఉండబట్టే అభివృద్ధి చెందాయని తెలిపారు. లండన్ సహా ప్రపంచంలోని ప్రముఖ నగరాలూ నదీతీర ప్రాంతాల్లోనే ఉన్నాయని వివరించారు. నదీ గర్భానికి.. నదీ పరివాహక ప్రాంతానికి తేడా తెలియకుండా వైకాపా నేతలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ప్రజలు బుద్ధి చెప్పినా రాజధానిపై విషం చిమ్మటం మానట్లేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. వచ్చే రెండేళ్లలో రాష్ట్రంలో నీటి కొరత లేకుండా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. నీటిని సద్వినియోగ చేసుకుంటున్నాం కాబట్టే రాయలసీమలో హార్టికల్చర్ అభివృద్ధి చెందిందన్నారు. దేశంలోనే ఉద్యాన రంగంలో మొదటి స్థానంలో ఉన్నాం.. రానున్న పదేళ్లలో ప్రపంచంలోనే నెంబర్ వన్ స్థానానికి వెళ్తామని పేర్కొన్నారు.

## పోలవరం-నల్లమల సాగర్‌కు నిధులివ్వండి: కేంద్రానికి పయ్యావుల వినతి

మొదటి పేజీ తరువాయి

దిల్లీ: రాజధాని అమరావతి నిర్మాణం, నదుల అనుసంధానం, రాయలసీమ ప్రాంతీయ సమగ్రాభివృద్ధికి నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కోరారు. కేంద్ర ప్రీ బడ్జెట్ భేటీలో ఈ మేరకు పలు ప్రతిపాదనలను కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌కు అందజేశారు. "విశాఖపట్నం ఆర్థిక ప్రాంతీయ అభివృద్ధి కేంద్రానికి కేంద్ర బడ్జెట్‌లో రూ.5 వేల కోట్లు కేటాయించాలి. నదుల అనుసంధానానికి చేయూత ఇవ్వడంతో పాటు, పోలవరం -నల్లమల సాగర్ లింకు ప్రాజెక్టుకు ఆర్థికసాయం చేయండి. రాష్ట్రానికి అత్యధిక స్థాయిలో రెవెన్యూ గ్రాంటులు మంజూరు చేయాలి. సాస్కి, పూర్వోదయ పథకాల కింద నిధులు కేటాయించాలి.

2026 ఏప్రిల్ 1 నుంచి 16వ ఆర్థిక సంఘం సిఫార్సులు అమల్లోకి వస్తున్నందున అత్యధిక రెవెన్యూ గ్రాంట్లతో పాటు, భారీ మొత్తంలో పన్నుల పంపిణీ చేయాలి. సాస్కి పథకం కింద రాష్ట్రాల్లో మూల ధన పెట్టుబడులకు ప్రత్యేక సాయం చేయాలన్న కేంద్రం నిర్ణయం శుభ పరిణామం. ఈ పథకం కింద వచ్చే ఏడాది కూడా అధిక కేటాయింపులు కొనసాగించాలి. విద్య, ఆరోగ్యం, వ్యవసాయం, జీవనోపాధి కల్పించే ప్రాజెక్టులకు అనుగుణంగా పూర్వోదయ మార్గదర్శక సూత్రాలను అమలు చేయాలి. వెనుకబడిన ప్రాంతాల ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీని అమలు చేయాలని రాష్ట్ర విభజన చట్టంలో సూచించారు. దీనిలో భాగంగా.. రాయలసీమ హార్టికల్చర్ అభివృద్ధి ప్రణాళికలు అమలు చేయాలి. వచ్చే మూడేళ్లలో రూ.41 వేల కోట్లతో రాయలసీమ ప్రాంతంలో సమగ్ర అభివృద్ధి ప్రణాళికలు అమలు చేయడం వల్ల అది అంతర్జాతీయ హార్టి కల్చర్ కేంద్రంగా మారుతుంది.

గతేడాది కేంద్రం అందించిన రూ.15 వేల కోట్లతో అమరావతి నిర్మాణం తిరిగి ప్రారంభమైంది. కేంద్ర నిధులకు తోడు.. హడ్కో, నాఫెడ్ ఏజెన్సీల నుంచి లభించే నిధులు రెండో దశలో కూడా అందేందుకు తోడ్పాటు అందించాలి. పోలవరం - నల్లమల సాగర్ ప్రాజెక్టుకు వచ్చే బడ్జెట్‌లోనే నిధులు కేటాయించాలి. రాజస్థాన్‌లో 11 నదులను అనుసంధానం చేసే రూ.40 వేల కోట్ల ప్రాజెక్టును కేంద్రం చేపట్టింది. అదే తరహాలో.. కరవు పీడిత ప్రాంతాలకు తాగునీరు, పారిశ్రామిక అవసరాలను తీర్చేందుకు రూ.58,700 కోట్ల ప్రాథమిక అంచనాలతో చేపట్టే... పోలవరం -నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుకు కేంద్రం తోడ్పాటు అందించాలి" అని పయ్యావుల కేశవ్ కేంద్రానికి విజ్ఞప్తి చేశారు.

## తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తాం: జనసేన

మొదటి పేజీ తరువాయి

ఎన్నికలకు తక్కువ సమయం ఉన్నప్పటికీ సాధ్యమైనన్ని స్థానాల్లో తమ అభ్యర్థులను బరిలోకి దింపనున్నట్లు ప్రకటించింది. రాష్ట్రంలో సరికొత్త రాజకీయ వేదికకు బలమైన పునాది వేయడమే లక్ష్యంగా ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు పేర్కొంది. క్షేత్రస్థాయిలో పార్టీ కోసం నిబద్ధతతో పనిచేస్తున్న జనసైనికులు, వీర మహిళలు ఈ ఎన్నికల ప్రచారంలో చురుగ్గా పాల్గొని పార్టీ బలోపేతానికి తోడ్పడాలని జనసేన పార్టీ పిలుపు నిచ్చింది.

## ప్రయాణికుల రద్దీ..

మొదటి పేజీ తరువాయి

ఈ నెల 10, 11, 12, 17, 19 తేదీల్లో మధ్యాహ్నం 2.40 గంటలకు విజయవాడ నుంచి హైదరాబాద్‌కు ప్రత్యేక రైళ్లు

ఛైర్ కార్ బోగీల్లో ముందస్తు రిజర్వేషన్ చేసుకునే సదుపాయం కల్పించారు.

రిజర్వేషన్ చేసుకోని వారి కోసం రైలులో సగానికి పైగా జనరల్ బోగీల ఏర్పాటు

## కులమతాలకు అతీతంగా ఆలోచించాలి:

మొదటి పేజీ తరువాయి

కాకినాడ: ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తూర్పుగోదావరి జిల్లాలో పర్యటిస్తున్నారు. కాకినాడ రంగరాయ వైద్య కళాశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో ఆయన పాల్గొన్నారు. రాంకోసలో ఆధునికీకరణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వైద్యులతో పవన్ ముఖాముఖి నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలు అందించాలని కోరారు. వైద్య నిపుణులు తమ సేవలు విస్తరించాలని సూచించారు. విద్యావంతులు కులమతాలకు అతీతంగా ఆలోచించాలని డిప్యూటీ సీఎం కోరారు. కళాశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు ఎంతో కృషి చేస్తున్నారంటూ పవన్ ప్రశంసించారు. వైద్యులు మానవతాదృక్పథంతో ప్రజా సేవ చేయాలని సూచించారు. డాక్టర్లు.. ఎంత బిజీగా ఉన్నా నెలలో ఒకసారైనా గిరిజన ప్రాంతాలకు వెళ్లాలన్నారు.

బ్రిడ్జిని పరిశీలించిన పవన్

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం పరిధిలోని గొల్లప్రోలు హౌసింగ్ కాలనీ వద్ద నూతనంగా నిర్మించిన బ్రిడ్జిని శనివారం ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పరిశీలించారు. సుద్దగడ్డ కాలువపై నిర్మించిన వంతెన పనుల నాణ్యతను పరిశీలించి.. అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. సుద్దగడ్డ కాలువపై పవన్ ఆదేశాలతో రూ.3.05 కోట్ల అంచనా వ్యయంతో రోడ్లు భవనాల శాఖ ఈ వంతెన నిర్మించింది. 2024 సెప్టెంబర్‌లో ఉప ముఖ్యమంత్రి పిఠాపురం పర్యటనలో భాగంగా హౌసింగ్ కాలనీ సందర్శనకు వచ్చిన సందర్భంలో వరద ముంపులో ఉంది. పడవపై వెళ్లి కాలనీవాసుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కాలువకు వరద వచ్చిన ప్రతిసారి ముంపునకు గురవుతోందని, రాకపోకలకు ఇబ్బంది పడుతున్నామని హౌసింగ్ కాలనీ వాసులు చెప్పారు. ఆ సందర్భంలో కాలువపై బ్రిడ్జి నిర్మాణానికి ఉప ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ఆ మేరకు కార్యాచరణ రూపొందించి హామీ నెరవేర్చారు.

## మహిళా ఐఏఎస్‌పై దుష్ప్రచారం దురదృష్టకరం:

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: మంత్రులపై ఇటీవల వస్తున్న ఆరోపణల్ని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఖండించారు. ఓ మహిళా ఐఏఎస్‌పై దుష్ప్రచారం చేయడం దురదృష్టకరమని పేర్కొన్నారు. కుటుంబాలను ఇబ్బంది పెట్టేలా రాతలు రాయొద్దని మంత్రి హితవు పలికారు. మంత్రి హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడారు.'నా జిల్లాలోనే కాదు.. చాలా జిల్లాల్లో కలెక్టర్ల బదిలీ జరిగింది. మంత్రులు, ఎమ్మెల్యేలకు తెలియకుండానే ఈ ప్రక్రియ జరుగుతుంది. అధికారుల మీద అభాండాలు వేయడం సరికాదు. రేటింగ్‌లు, వ్యూస్ కోసం అవాస్తవాలు రాయడం సరికాదు. ఛానళ్ల మధ్య పోటీ కోసం మహిళా అధికారులను ఇబ్బంది పెట్టొద్దు. మంత్రులపైనే కాదు.. సీఎంపైనా దుష్ప్రచారం చేస్తున్నారు' అని కోమటిరెడ్డి అన్నారు.

## ఘట్‌కేసర్‌లో రణరంగం..

మొదటి పేజీ తరువాయి

ఘట్ కేసర్: మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఘట్ కేసర్ రెవెన్యూ పరిధిలో ఏకశిలా వెంచర్‌లో మరోసారి ఉద్రిక్తత చోటు చేసుకుంది. పోలీసుల సమక్షంలోనే ఇరువర్గాల పరస్పర దాడులతో ఆ ప్రాంతం రణరంగంలా మారింది. ఈ ఘటనతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.గత కొన్నాళ్లుగా ఏకశిలా ప్లాట్ల యజమానులు, ఏకశిల భూములను కొనుగోలు చేసిన స్థిరాస్తి వ్యాపారి వెంకటేశ్ మధ్య గొడవలు జరుగుతున్నాయి. ప్లాట్ యజమానులను అక్కడికి వెళ్లనీయకుండా.. ఏకశిలా వెంచర్ చుట్టూ వెంకటేష్ అనుచరుల పహారా ఉండేది. ప్లాట్ల యాజమానులను భయభ్రాంతులకు గురిచేసి, దౌర్జన్యానికి దిగడంతో వెంకటేష్ అనుచరులపై పోచారం పోలీస్ స్టేషన్‌లో కేసులు కూడా నమోదయ్యాయి. కొంతకాలం పోచారం పోలీసులు ఏకశిలా వెంచర్ పరిసర ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పికెటింగ్ నిర్వహించారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఏకశిలా వెంచర్‌లో సర్వే కోసం వచ్చిన అధికారులను ప్లాట్ల యజమానులు అడ్డుకుని, ఆందోళనకు దిగారు. శనివారం ఏకశిలా ప్లాట్ల యజమానులు కొందరు అక్కడికి వెళ్లగా.. స్థిరాస్తి వ్యాపారి వెంకటేశ్ అనుచరులు వారిని అడ్డుకున్నారు. దీంతో ఇరువర్గాల మధ్య తోపులాట జరిగింది. పరిస్థితి అదుపు చేసేందుకు వచ్చిన పోచారం పోలీసుల ఎదుటే ఇనుప రాడ్లతో దాడులకు పాల్పడ్డారు. ఈ దాడిలో నలుగురు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఇరువర్గాలు పోచారం, మేడిపల్లి పీఎస్‌లలో పరస్పరం ఫిర్యాదులు చేసుకున్నాయి.

## పాలమూరుకు జాతీయ హోదా ఇవ్వాలి:

మొదటి పేజీ తరువాయి

"తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌ను ఆవిష్కరించాం. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం. మౌలిక సదుపాయాల కల్పన కోసం జీఎస్‌డీపీలో పెట్టుబడి రేటును 37 శాతం నుంచి 50 శాతానికి పెంచాలి. రాష్ట్రాల ద్రవ్య లోటు పరిమితిని ఏడాదికి కనీసం 4 శాతానికి పెంచాలి. విద్య, వైద్య రంగాల కోసం సేకరించే వనరులను ఎఫ్ఆర్‌బీఎం నుంచి మినహాయించాలి. రాష్ట్రంలో వెయ్యికిపైగా కులాల వారీగా గురుకుల పాఠశాలలు ఉన్నాయి. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేస్తున్నాం. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు, వైద్య కళాశాలలు కూడా ఏర్పాటు చేస్తున్నాం. ప్రస్తుతం సెస్‌లు, సర్‌ఛార్జీల వాటా కేంద్ర పన్ను రాబడిలో 20శాతానికి చేరింది. 15వ ఆర్థిక సంఘం 41 శాతం పన్ను బదిలీకి సిఫార్సు చేసినప్పటికీ 30 శాతమే అందుతోంది" అని భట్టి తెలిపారు.

ఇవి మంజూరు చేయండి..

"ప్రాంతీయ రింగ్ రోడ్ ప్రాజెక్టును తక్షణమే మంజూరు చేయాలని కోరుతున్నాం. హైదరాబాద్ మెట్రో రెండో దశపై త్వరగా నిర్ణయం తీసుకుని అనుమతులు ఇవ్వాలి. హైదరాబాద్‌లో ఐఐఎం ఏర్పాటు చేయాలి. మిగిలిన జిల్లాల్లో కేంద్రీయ, జవహర్ నవోదయ విద్యాలయాలు ఏర్పాటు చేయాలని కోరాం. పెద్దపల్లి, వరంగల్, ఆదిలాబాద్, కొత్తగూడెంలో విమానాశ్రయాలు మంజూరు చేయాలి. పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టును జాతీయ హోదా ఇవ్వాలి. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కోసం రూ.14,100 కోట్లు కేటాయించాలి. రేడియల్ రోడ్ల కోసం రూ.45 వేల కోట్లు, హైదరాబాద్ మురుగునీటి పారుదల ప్రణాళిక కోసం రూ.17,212 కోట్లు కేటాయించాలి" అని భట్టి విజ్ఞప్తి చేశారు. సహకార సమాఖ్య స్ఫూర్తితో ప్రతిపాదనలపై సానుకూలంగా పరిశీలిస్తారని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు.

# తలసేమియా రహిత తెలంగాణ సాధిద్దాం

- అందరం కలిసి పనిచేసి, 2035 నాటికి లక్ష్యాన్ని చేరుకుందాం
- ఏసియన్ తలసేమియా కాన్క్లేవ్‌లో మంత్రి దామోదర్ రాజనర్సింహ
- పేషెంట్లకు చికిత్స అందించేందుకు మరో 3 సెంటర్ల ఏర్పాటు
- ప్రతి పేషెంట్‌కు పెన్షన్ అందేలా చర్యలు తీసుకుంటామని హామీ




మేకార్తి దినపత్రిక జనవరి 11 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

తెలంగాణను దేశంలోనే మొట్టమొదటి తలసేమియా రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు అందరం కలిసికట్టుగా పనిచేద్దామని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పిలుపునిచ్చారు. తలసేమియా అండ్ సికిల్‌సెల్ సొసైటీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని కమల హాస్పిటల్‌లో నిర్వహిస్తున్న ఏసియన్ తలసేమియా కాన్క్లేవ్‌లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పేషెంట్లు, దేశ, విదేశాల నుంచి వచ్చిన డాక్టర్లు, ఇతర నిపుణులను ఉద్దేశించి మంత్రి ప్రసంగించారు. తలసేమియా, సికిల్‌సెల్ ఎనీమియా, హీమోఫీలియా వంటి వ్యాధులు కేవలం వైద్యపరమైన నిర్ధారణలు మాత్రమే కావని, అవి బాధిత కుటుంబాలను, సమాజాన్ని జీవితకాలం వెంటాడే తీవ్రమైన సవాళ్లు అని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా రక్తసంబంధీకుల మధ్య వివాహాలు (మేనరికం) చేసుకోవడం వల్ల తల్లిదండ్రుల నుంచి పిల్లలకు ఈ జన్యుపరమైన వ్యాధులు సంక్రమించే ప్రమాదం ఎక్కువగా ఉందని పేర్కొన్నారు. దీనిని నివారించడానికి ముందస్తు స్క్రీనింగ్, కౌన్సిలింగ్, సామాజిక అవగాహన కల్పించడమే సరైన మార్గమని, నివారణే అత్యుత్తమ చికిత్స అని ఆయన పేర్కొన్నారు.

**త్వరలో మరో 3 సెంటర్ల ఏర్పాటు**

తెలంగాణ ప్రభుత్వం ఈ వ్యాధుల నియంత్రణకు, బాధితుల సంక్షేమానికి పటిష్టమైన చర్యలు తీసుకుంటోందని మంత్రి వివరించారు. ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా చికిత్స అందిస్తున్న విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. తలసేమియా, సికిల్‌సెల్ సొసైటీ సహకారంతో మహబూబ్‌నగర్, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల్లో విజయవంతంగా ప్రతి గర్భిణీకి పరీక్షలు చేసిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. తలసేమియా బాధితులకు నిరంతర వైద్య సేవలు అందించేందుకు ఇప్పటికే ఆదిలాబాద్, నిజామాబాద్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో డే కేర్ సెంటర్లను నిర్వహిస్తున్నామని, త్వరలో ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్‌లలో అదనపు కేంద్రాలను ఏర్పాటు చేయబోతున్నామని మంత్రి వెల్లడించారు.

**11 లక్షల మందికి స్క్రీనింగ్**

రాష్ట్రంలో సికిల్‌సెల్ వ్యాధిని గుర్తించేందుకు ఇప్పటివరకు 11 లక్షల మందికి పైగా స్క్రీనింగ్ పూర్తి చేశామని, వ్యాధి నిర్ధారణ అయిన వారికి ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచిత చికిత్స అందిస్తున్నామని మంత్రి తెలిపారు. నిమ్స్ హాస్పిటల్‌లో బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంటేషన్ వంటి అత్యాధునిక చికిత్సలను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు.

**టెస్టులన్నీ ఫ్రీగా చేయిస్తాం**

తెలంగాణ హెల్త్ విజన్ 2047లో భాగంగా అందరికీ అందుబాటులో మెరుగైన వైద్యాన్ని అందించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని రాజనర్సింహ తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రూ. 10 లక్షల వరకు నగదు రహిత చికిత్స అందిస్తూ పేదలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని గుర్తుచేశారు. టీ--- డయాగ్నోస్టిక్స్ ద్వారా ఉచిత పరీక్షలు చేయిస్తున్నామన్నారు. తలసేమియా, సికిల్‌సెల్, హిమోఫీలియా పేషెంట్లకు అవసరమైన అన్ని రకాల పరీక్షలను డయాగ్నస్టిక్స్ సెంటర్లలో ఉచితంగా చేయిస్తున్నామన్నారు. ఇంకా ఏవైనా టెస్టులు అవసరమైనా ఉచితంగా చేసేందుకు సౌకర్యాలు కల్పిస్తామన్నారు.

**ప్రతి పేషెంట్‌కూ పెన్షన్ అందిస్తాం**

నివారించగలిగే వ్యాధులతో ఏ చిన్నారి పుట్టకూడదని, అనారోగ్యం కారణంగా ఏ కుటుంబం పేదరికంలోకి వెళ్లకూడదన్నదే తమ ఆశయమని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వం, వైద్య నిపుణులు, స్వచ్ఛంద సంస్థలు కలిసికట్టుగా పనిచేసి మిషన్ తలసేమియా ఫ్రీ తెలంగాణ లక్ష్యాన్ని సాకారం చేసుకుందామని మంత్రి పిలుపునిచ్చారు. దేశంలోనే తలసేమియా పేషెంట్లు లేని తొలి రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దుదామన్నారు. తలసేమియా, సికిల్ సెల్ పేషెంట్లు అందరికీ పెన్షన్ అందేలా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

# ముగ్గులు వేసిన బి జె వై ఎం నాయకులు తాటికొండ శ్రీనివాస్

- కన్నుల పండుగగా.. సంక్రాంతి ముగ్గులు..అంబరాన్నిశీటిన సంబరాలు
- ప్రజల జీవితంలో సంక్రాంతి పండగ నిత్య కాంతులు విరిసిల్లాలి
- బహుమతులు అందజేసిన చేసిన తాటికొండ శ్రీనివాస్



మేకర్తి దినపత్రిక సిద్దిపేట జిల్లా బ్యూరో ఇంచార్జి తాళ్ల రవీందర్ రెడ్డి

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని సిద్దిపేట పట్టణ 1వ వార్డు లింగారెడ్డి పల్లి లో బి జె వై ఎం నాయకులు తాటికొండ శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల సంబరాలు అంబరానంటాయి.ఉదయం పది గంటల నుంచి వార్డులో కబీర్ వద్ద కలియతిరుగుతూ మహిళలు వేసినటువంటి ముగ్గులను పరిశీలించరూ.ఈసందర్భంగా వార్డులో అందమైన ముగ్గులు వేసిన వారికి,మొదట బహుమతి గా మూడు వేల రూపాయలు, రెండవ బహుమతి రెండు వేల రూపాయలు, మూడవ బహుమతి 1 వెయ్యి రూపాయలు నగదు ను అందించారు. కార్యక్రమంలో పాల్గొన్న 80 మంది మహిళల అందరికి బహుమతులు అందజేశారు.కార్యక్రమంలో వార్డ్ మహిళలు స్వయంగా ముగ్గులు వేశారు. ఈ సందర్భంగా తాటికొండ శ్రీనివాస్ గారు మాట్లాడుతూ.. సంక్రాంతి పండుగ అంటే మహిళలకు గుర్తుకు వచ్చేది ముగ్గులు, పిండి వంటలు అని అన్నారు.భోగి పండగ మన అందరికి భోగా భాగ్యాలు ప్రసాదించాలని, కనుమ పండగ కనువిందుగా జరుపుకోవాలని, సంక్రాంతి పండగ ప్రజల జీవితంలో నిత్యం కాంతులు విరిసిల్లాలని ఆ భగవంతున్నీ కోరుకుంటున్నట్లు తెలిపారు.ప్రజలందరికి ఈ సంక్రాంతి శుభం చేకూరాలని,ఈ పర్వదినాన్ని ఆనందంగా కుటుంబ సభ్యులతో జరుపుకోవాలని కోరుకుంటు.. రాష్ట్ర ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వార్డ్ మహిళలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మున్నూరు కాపు సర్పంచ్ వార్డు సభ్యులను సన్మానించిన అధ్యక్షులు మెంగని రాజు



మేకార్తి దినపత్రిక, జనవరి 11 ముస్తాబాద్

ముస్తాబాద్ మండల కేంద్రంలో మున్నూరు కాపు మండల అధ్యక్షుడు మెశీగని రాజు అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ వార్డు సభ్యులగా ఎన్నుకోబడ్డ మున్నూరు కాపు సభ్యులు మొర్రాయిపల్లె సర్పంచ్ మెంగనిన శ్రీనివాస్ , ముస్తాబాద్ వరుస సంధ్య, బండి సుమలత. పోతుగల్ ఆది శేకర్, ఆవునూరు బందేల నరసయ్య. మద్దికుంట బత్తుల దేవేందర్. చికోడు బాధ నరేష్..లను ముస్తాబాద్ పట్టణం కేంద్రంలో సంఘం లో ఘనంగా శాలువతో సన్మానించారు,అనంతరం నేటి పత్రికరంగంలో నిజాయితీగా నిర్భయంగా వార్తలు రాస్తూ అందరితో పేరు మన్నలను పొందుతున్న మేకార్తి పత్రిక శ్రీనివాస్, దబ్బెడ రమేష్ (మన ప్రగతి న్యూస్) పాత్రియలను శాలువాతో సన్మానించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్నూరు కాపు సభ్యులు రాజకీయ రంగంలో ఎత్తుకు ఎదగాలని అన్నారు,వచ్చే ఎంపిటీసీ జెడ్పీటీసీ ఎన్నికల్లో పోటీచేయాలని అన్నారు, మున్నూరు కాపులు సత్తా చాటాలని అధిక మెజార్టీతో గెలవాలని కోరారు, కుల బాంధవులు అందరూ కలిసికట్టుగా ఉమ్మడిగా ఉండాలని అన్నారు,ఈ కార్యక్రమంలో మండల మున్నూరు కాపు సభ్యులు. బొప్ప నరసన్న అల్లం లక్ష్మణ్ కుక్కల దేవేందర్ శీలం స్వామి మేంగని మనోహర్ జిల్లెల్ల మల్లేశం తోట ధర్మేందర్ వరద దినేష్ లక్ష్మీనారాయణ రాజ్యం మరిపెల్లి మధు సుధాకర్ వరి లక్ష్మణ్ బాలయ్య నాగరాజు మెంగని రాజు, మహేష్ ,అన్వేష్ ,దేవేందర్ అన్ని గ్రామాల అధ్యక్షులు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు..

# రాష్ట్ర నాయకులు శివరాత్రి నర్సయ్య ఆధ్వర్యంలో

మేకార్తి దినపత్రిక జనవరి 11 గంభీరావుపేట మండల రిపోర్టర్



రాజన్న సిరిసిల్ల గంభీరావుపేట మండల కేంద్రంలోని ట్యాంక్ బండ్ వద్ద స్వతంత్ర సమర యుద్ధ వీరుడు వడ్డె ఓబన్న 219వ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర నాయకులు శివరాత్రి నరసయ్య ముస్తఫా నగర్ గ్రామ సర్పంచ్ సుకన్య దేవయ్య... ఉప సర్పంచ్ దేవేందర్ మాజీ జెడ్పిటిసి మల్లు గారి నర్సా గౌడ్. లింగన్నపేట గ్రామ సర్పంచ్ పిట్లే ఎల్లయ్య. మండల అధ్యక్షుడు పిట్ల బాబు. మాజీ ఉపసర్పంచ్ శివరాత్రి నర్సింలు.. రాజేశ్వరరావు నగర్ కాలనీ సర్పంచ్ పిట్ల బాబు. ఉప సర్పంచ్ నర్సింలు .శివరాత్రి రాజలింగం మాజీ వార్డు సభ్యుల ఫోరమ్ అధ్యక్షులు బండ రమేష్... బాబు.. అల్లెపు నారాయణ... నర్సింలు...ప్రభాకర్... వెంకట్ యాదవ్ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు

- నివాళులర్పించిన అదనపు కలెక్టర్ గడ్డం నగేష్



మేకార్తి దినపత్రిక, జనవరి 11 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

వడ్డే ఓబన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి ఆధ్వర్యంలో వడ్డే ఓబన్న జయంతి వేడుకలను ఆదివారం నిర్వహించగా, ముందుగా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం వడ్డే ఓబన్న చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వడ్డే ఓబన్న సేవలను కొనియాడారు.సమావేశంలో జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి సౌజన్య, వడ్డెర కుల సంఘం అధ్యక్షులు, ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సరిపోయేంత యూరియా.అందుబాటులో ఉంది.

మేకర్తి దినపత్రిక జనవరి 11.నిజాంపేట మండలం రిపోర్టర్ రాము.



రైతులకు సరిపోయేంత యూరియా ఉంది ఎవరు ఆందోళన చెందవద్దు సి ఇ ఓ గోపాల్ రెడ్డి నిజాంపేట మండల పరిధికల్వకుంట గ్రామ సొసైటీ సీఈవో గోపాల్ రెడ్డి గారు మాట్లాడుతూ రైతులకు సరిపోయేంత అందుబాటులో ఉంది. ఎవరు ఆందోళన చెందవద్దు. రైతులకుయూరియా కొరత లేకుండా చేస్తాం. కల్వకుంట వెంకటాపూర్, మరియు రజాక్ పల్లి ఖాసీంపూర్ రైతులకు సరిపోయేంత యూరియా మా సోసైటీలో అందుబాటులోవుండే లా చేస్తున్నం అని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమం లో సొసైటీ సిబ్బంది మద్దెల యాదగిరి ఆపరేటర్ రమేష్ మరియురైతులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి ,సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు గారిని కలిసిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంఠారెడ్డి.

మేకర్తి దినపత్రిక జనవరి 11 నిజాంపేట మండల రిపోర్టర్



తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు,సిద్దిపేట శాసనసభ్యులు శ్రీ హరీష్ రావు గారిని హైదరాబాద్ లోని వారి నివాసంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు,మెదక్ నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ కంఠారెడ్డి తిరుపతి రెడ్డి గారు మర్యాదపూర్వకంగా కలిసి ఇటీవలే అయ్యప్ప స్వామి వారి మండల దీక్షను విజయవంతం గా చేసి శబరిమల స్వామి వారి సన్నిదానం లో దీక్ష విరమణ చేసి ఈరోజు హరీష్ రావు గారికి స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు .

# నూతన వర్తక వ్యాపార సంఘం. అధ్యక్షుడుగా. అతికం. లింగం గౌడ్.

మేకర్తి దినపత్రిక జనవరి 10 సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ పాపని స్వామి.



భూంపల్లి మండల నూతన వర్తక సంఘం వ్యాపార సంఘం అధ్యక్షునిగా అధిక లింగం గౌడ్ ఆదివారం . 11/012026 రోజున నూతన వర్తక వ్యాపార సంఘం సభ్యుల సమక్షంలో తీర్మానం చేయడం జరిగింది . సంఘం యొక్క కార్యవర్గ కమిటీ రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కావున సంఘం యొక్క కొత్త కార్యవర్గ కమిటీ మెజార్టీ సభ్యుల సమక్షంలో శ్రీ లక్ష్మీనరసింహ గుడి కొండాపూర్ వద్ద కొత్త కార్యవర్గం కమిటీ ఎన్నుకోవడం జరిగింది. . సంఘం యొక్క కార్యవర్గ కమిటీ సభ్యులు. సంఘం అధ్యక్షుడు అతికం.లింగం గౌడ్ ఉపాధ్యక్షులు పి వెంకట్ గౌడ్ ప్రధాన కార్యదర్శి వి.నరేష్ గౌడ్ ఉపకార్యదర్శి జి .దేవరాజ్

# టీ20 క్రికెట్ ఛాంపియన్ షిప్.

మేకార్తి దినపత్రిక జనవరి 11 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



ఎల్బీ స్టేడియంలో మాజీ పార్లమెంట్ సభ్యులు హనుమంతరావు ఆధ్వర్యంలో నిర్వహించిన 19వ రాజీవ్ గాంధీ అండర్--19 లీగ్ టీ20 క్రికెట్ ఛాంపియన్‌షిప్-2026 ముగింపు కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతో పాటు మంత్రులు వాకిటి శ్రీహరి , అడ్లూరి లక్ష్మణ్ ఈ కార్యక్రమంలో పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రభుత్వ సలహాదారులు కేశవరావు , హర్కర వేణుగోపాల్ , రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి , కార్పొరేషన్ చైర్మన్లు మెట్టు సాయి కుమార్ , శివసేన రెడ్డి , మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ , డీసీసీ అధ్యక్షులు మోతే రోహిత్ తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అనారోగ్యం తో వృద్ధురాలు మృతి..



మేకార్తి దినపత్రిక జనవరి 11 నిజాంపేట మండలం రిపోర్టర్.రాము .

నిజాంపేట్ మండలం కల్వకుంట గ్రామానికి చెందిన చిప్ప లక్ష్మి ( 76) సంవత్సరాలు . చిప్ప నారాయణ కొంత కాలంగా అనారోగ్యం తో బాధ పడుతు. మృతి చెందింది.

# క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన పల్లా రాజేశ్వర్ రెడ్డి.

మేకార్తి దినపత్రిక జనవరి 11 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



జనగామ పట్టణ కేంద్రంలోని మినీ స్టేడియంలో గుర్రం నాగరాజు గారు, ఏనగందుల కృష్ణ ఆధ్వర్యంలో 11--12 యువకుల కోసం నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌ను జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని అన్నారు. క్రీడల ద్వారా శారీరక దారుఢ్యంతో పాటు స్నేహభావం, క్రమశిక్షణ పెంపొందుతాయని తెలిపారు. యువత చదువుతో పాటు క్రీడల్లో కూడా చురుగ్గా పాల్గొని ఆరోగ్యవంతమైన భవిష్యత్తును నిర్మించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, క్రీడాభిమానులు, యువకులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర యువజన సంఘాల సమితిలో పటాన్చెరు నియోజకవర్గ యువజన నాయకులకు చోటు

**- రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా డా.ఏర్పుల శ్రీనివాస్,**
**- నియామక పత్రాలు అందించిన రాష్ట్ర అధ్యక్షుడు డా.కూన వేణుగోపాలకృష్ణ**
**- రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మెట్టుశ్రీధర్**

మేకర్తి దినపత్రిక
తెలంగాణ రాష్ట్ర యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షులు డా.కూన వేణు గోపాల కృష్ణ, జాతీయ యువజన వారోత్సవాల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర యువజన సంఘాల సమితి లో పనిచేయుటకు పటాన్ చెరు పటాణానికి చెందిన ప్రముఖ సామాజిక ఉద్యమ నాయకుడు మెట్టుశ్రీధర్ జిన్నారం మండల కేంద్రానికి చెందిన దళిత బహుజన, యువజన ఉద్యమ నాయకుడు దళిత రత్న డా.ఏర్పుల శ్రీనివాస్ లు వీరు ఇరువురు సమాజంలో సుధీర్ఘ కాలంగా వివిధ రకాల సామాజిక సేవా కార్యక్రమాలతో సమాజ శ్రేయస్సుకోసం కంకణ బద్ధులై అనేక సామాజిక కార్యక్రమాలు తలపెడుతున్నందుకు, నేటి సమాజంలో యువతను సన్మార్గంలో తీసుకుపోవడం కోసం యువత అభ్యున్నతికి చేస్తున్న కార్యక్రమాల కృషిని పరిగణలోకి తీసుకొని వీరి సేవలను గుర్తించి తెలంగాణ రాష్ట్ర యువజన సంఘాల సమితిని బలోపేతం చేసి రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాలలో యువజన సంఘాల సమితిని పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయుటకు మెట్టుశ్రీధర్ ను తెలంగాణ రాష్ట్ర యువజన సంఘాల సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా, దళిత రత్న డా.ఏర్పుల శ్రీనివాస్ ను తెలంగాణ



రాష్ట్ర యువజన సంఘాల సమితి రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నియామక పత్రాన్ని అందించడం జరిగింది. ఈ సంధర్భంగా మెట్టు శ్రీధర్, డా.ఏర్పుల శ్రీనివాస్ వీరిరువురు ఈ సందర్భంగా మాట్లడుతూ తెలంగాణ రాష్ట్రంలో యువజన సంఘాల సమితి బలోపేతం చేయడానికి మేము తలపెట్టిన సేవా కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకొని తెలంగాణ రాష్ట్ర యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కూన వేణుగోపాలకృష్ణ వారిని ఆహ్వానించి ఇరువురిని తెలంగాణ రాష్ట్ర యువజన సంఘాల సమితి బలోపేతానికి కృషి చేసేవిధంగా రాష్ట్ర స్థాయి ముఖ్య బాధ్యతలు అప్పగించినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ తమ పైన పెట్టిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తూ తెలంగాణ రాష్ట్ర యువజన సంఘాల సమితిని, జిల్లా , మండల గ్రామ స్థాయిలో యువజన సంఘాల సమితులను ఏర్పాటు చేసి యువతకు ప్రజలకు మరింత చేరువచేసి సంఘం బలోపేతానికి కృషి చేస్తామని పత్రికా ముఖంగా తెలియజేయడం జరిగింది తాము తలపెట్టిన అనేక సామాజిక కార్యక్రమాల్ని ప్రజలకు ప్రభుత్వాలకు వివిధ పత్రికల ద్వారా పరిచయం చేసి రాష్ట్రస్థాయిలో గుర్తింపు తెచ్చిపెట్టిన వివిధ పత్రిక ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ప్రత్యేక అభినందనలు తెలియజేయడం జరిగింది

# యువత చదువుతోపాటు క్రీడల్లోను ముందుకు సాగాలి : మంత్రి లక్ష్మణ్ కుమార్

**కోరుట్ల ప్రీమియర్ క్రికెట్ లీగ్ జాతరలో పాల్గొన్న సంక్షమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్**

మేకర్తి దినపత్రిక
యువత చదువుతోపాటు క్రీడల్లో ముందుకు సాగాలని రాష్ట్ర సంక్షమ శాఖ మంత్రి అట్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు శనివారం జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో దివంగత నేత మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మంత్రి జువ్వాడి రత్నాకరరావు జ్ఞాపకార్థంగా ఏర్పాటు చేసిన కోరుట్ల ప్రీమియర్ క్రికెట్ లీగ్ జాతరలో తెలంగాణ రాష్ట్ర సంక్షమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ,జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ , కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు, డీసీసీ అధ్యక్షులు నందయ్య, మాజీ మున్సిపల్ ఛైర్మన్ అడువల జ్యోతి తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ క్రీడలు యువతలో శారీరక ధృఢత్వంతో పాటు క్రమశిక్షణ, సమన్వయం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని అన్నారు. కోరుట్ల ప్రీమియర్ క్రికెట్ లీగ్ వంటి పోటీలు గ్రామీణ స్థాయి క్రీడా ప్రతిభను వెలికితీయడంలో ఎంతో దోహదపడతాయని ఇలాంటి క్రీడలను దివంగత నేత మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మంత్రి జువ్వాడి రత్నాకరరావు జ్ఞాపకార్థంగా ఈ లీగ్‌ను నిర్వహించడం అభినందనీయమని తెలుపుతూ యువత చదువుతో పాటు క్రీడల్లోనూ ముందుకు సాగాలని, క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని మంత్రి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు



# సింగూరు ప్రాజెక్టును ఖాళీ చేస్తున్న అధికారులు

మేకర్తి దినపత్రిక
సింగూరు ప్రాజెక్టును నీటి పారుదల శాఖ అధికారులు ఖాళీ చేస్తున్నారు. ప్రాజెక్టు అనకట్ట రివిట్మెంట్ కుంగిపోవడంతో రాష్ట్ర డ్యామ్ సేఫ్టీ కమిటీ నివేదిక మేరకు ప్రాజెక్టులో నీటి మట్టం తగ్గించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగానే శనివారం సాయంత్రం జల విద్యుత్ గేట్ ద్వారా 2,300 క్యూసెక్కుల జలాల విడుదలను ప్రారంభించారు. ప్రాజెక్టులో 16 టీఎంసీలుండగా ఇందులో 8 టీఎంసీల నీటిని వదిలిపెట్టనున్నారు.



# అంబర్‌పేట్ ఎస్ఐ భానుప్రకాష్ రెడ్డి అరెస్ట్

మేకర్తి దినపత్రిక
బెట్టింగ్ యాప్ అప్పులు తీర్చేందుకు రికవరీ సొమ్ము కాజేసి తాకట్టు పెట్టిన కేసులో అరెస్టు చేసిన పోలీసులు అంబర్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తూ, బెట్టింగ్ యాప్‌లకు బానిసగా మారి రికవరీ చేసిన బంగారాన్ని తాకట్టు పెట్టిన భానుప్రకాష్ రెడ్డి గత ఏడాది నవంబర్ నెలలో వెలుగులోకి వచ్చిన ఈ ఘటనపై విచారణ జరిపిన ఉన్నతాధికారులు విచారణలో నేరాన్ని అంగీకరించి, తన సర్వీస్ రివాల్వర్ ట్రైన్‌లో ప్రయాణిస్తుండగా పోయిందని తెలిపిన భానుప్రకాష్ సర్వీస్ రివాల్వర్ పోయిందని చెప్పడంతో, మరింత లోతుగా విచారణ చేపడుతున్న అధికారులు గతంలో తనకు ఏపీలో గ్రూప్--2 ఉద్యోగం వచ్చిందని, అక్కడికి బదిలీ చేయాలని విజ్ఞప్తి చేస్తూ దరఖాస్తు చేసిన భానుప్రకాష్ రెడ్డి ఈ కేసులో సేకరించిన ఆధారాల మేరకు భానుప్రకాష్ రెడ్డిని అరెస్టు చేసి, చంచల్‌గూడ జైలుకు తరలించిన ఉన్నతాధికారులు



# గంగదేవిపల్లిలో అనాథ వృద్ధులకు నిత్యవసర సరుకులు పంపిణీ

మేకర్తి దినపత్రిక
జన వికాస ఆధ్వర్యంలో శనివారం గంగదేవిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని అనాధ వృద్ధులకు నిత్యవసర సరుకులు, బట్టలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి కెనడా నుంచి వచ్చిన బాలవికాస స్కూల్ బృందం ముఖ్య అతిథులుగా హాజరైంది. సంస్థ పరిధిలో మొత్తం 550 మంది వృద్ధులు ఉండగా, గంగదేవిపల్లిలో 50 మందికి ఏడాదికి ఒకసారి నిత్యవసరాలు అందజేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. దాతల సహకారంతో ఈ సేవలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కూసం స్వరూప, వాటర్ కమిటీ అధ్యక్షుడు నాగరాజు, జిల్లా ట్రైనింగ్ మేనేజర్ కూసం రాజమౌళి, పంచాయతీ కార్యదర్శి రమ్య కుమారితో పాటు బాలవికాస ప్రతినిధులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# టేక్మాల్ కస్తూరిబా గాంధీ పాఠశాలలను సందర్శించిన.టేక్మాల్ స్పెషల్ ఆఫీసర్ యాదయ్య

మేకర్తి దినపత్రిక
టేక్మాల్ మేజర్ గ్రామ సర్పంచ్ఉప సర్పంచ్ శంకరయ్య టేకుమల్ మండల అధ్యక్షుడు నిమ్మ రమేష్.టేక్మాల్ కస్తూరిబగాంధి పాఠశాలను పరిశీలించిన ఐ.జూ.శీ .టేక్మాల్ స్పెషల్ ఆఫీసర్ యాదయ్య,టేక్మాల్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ తిమ్మిగారి సుధాకర్,ఉప సర్పంచ్ శంకరయ్య ,టేక్మాల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నిమ్మ రమేష్,మాజీ సర్పంచ్ పాపయ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు భక్తుల కిషోర్, బీజేపీ నాయకులు ఏళ్లపేట రాజు , కాంగ్రెస్ నాయకులు రంగలాల్ మరియు టేక్మాల్ జూ రాకేష్ తదితరులు పాల్గొన్నారు



# సింగూర్ లో ప్రీమియర్ లీగ్ క్రికెట్ మ్యాచ్

మేకర్తి దినపత్రిక
పుల్కల్ మండలంలోని సింగూర్ గ్రామ స్థాయి క్రికెక్ టోర్నమెంట్ గ్రామంలో సంక్రాంతి పండుగ నిర్వహిస్తున్నామని గ్రామ సర్పంచ్ నందికంటి శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ సింగూర్ గ్రామ క్రీడాభిమానులకు సంక్రాంతి పండుగ సందర్భంగా మన గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుంది. కావున ఆసక్తి గల క్రీడాకారులు తమ జట్టు పేర్లను నమోదు చేసుకోగలరు.మ్యాచ్ డ్రా తేది 12 న సాయంత్రం 6 గం? లకు ఉంటుంది.మన గ్రామనికి చెందిన క్రీడాకారులు మాత్రమే అనుమతించడం జరుగుతుంది.క్రీడాకారులు ఎలాంటి వివాదాలకు తావు లేకుండా టోర్నమెంట్ను విజయవంతం చేయడానికి సహకరించాలి.ఎంపైర్ దే తుది నిర్ణయం ఎం పేర్లపై వివాదారికి రాకూడదు.ప్రతీ మ్యాచ్ కి 8 ఓవర్లు ఉంటాయి. సెమి ఫైనల్ మరియు ఫైనల్ 10 ఓవర్లు ఉంటాయి.క్రికెట్ మ్యాచ్ గురించి గ్రామంలో ని కుమార్, విరేశం, లింగం ,నితిన్ సంప్రదించవలసిందిగా కోరుతున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.



# డీసీసీ కార్యాలయంలో కాంగ్రెస్ నేతల విలేకరుల సమావేశం

మేకర్తి దినపత్రిక
హన్మకొండ డీసీసీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఇనుగుల వెంకట్రామ్ రెడ్డి గారి అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు లతో కలిసి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా దుద్దిల్ల శ్రీను బాబు మాట్లాడుతూ, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ప్రజల ఉపాధి హక్కులను కాలరాస్తున్న వీబీజీ (వీబీజీ) రామ్ జీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు తగ్గిపోతున్నాయని, గ్రామ పంచాయతీలకు ఉన్న పాలనా హక్కులను హరించేందుకు పాలకులు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ప్రజలకు ఉపాధి హక్కును, గ్రామ పంచాయతీలకు స్వయం పాలన హక్కులను తిరిగి కల్పించాల్సిన అవసరం ఉందని స్పష్టంగా పేర్కొన్నారు.



# ఈరోజు మండలంలోని గడిపెద్దపూర్ గ్రామంలో కబడ్డీ పోటీలు నిర్వహించారు

**- ఈ కార్యక్రమానికి అల్లాదుర్గం మండల్ అధ్యక్షుడు కొప్పుల శేషారెడ్డి హాజరయ్యారు**

మేకర్తి దినపత్రిక
ఈరోజు అల్లాదుర్గ మండల పరిధిలోని గడి పెద్దాపూర్ గ్రామంలొ సర్పంచ్ హరికృష్ణ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు నిర్వహించారు ఈ కార్యక్రమనికీ ముఖ్య అతిథులుగా విచ్చేసిన అల్లాదుర్గం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల శేషారెడ్డి కబడ్డీ ఆడి ఆటను ప్రారంభించారు ఇలాంటి కార్యక్రమాలు పెద్దాపూర్ గ్రామంలో మరెన్నో చేయాలని హరికృష్ణ కు తెలిపారు శేషారెడ్డి గారికి శాలువతొ ఘనంగా సన్మానించారు వరి వెంట సర్పంచ్ హరికృష్ణ సత్యనారాయణ అభిలాష్ రెడ్డి నాని గౌడ్ ఉపసర్పంచ్ శ్రీశైలం రోషన్ కుమ్మరి సాయిలు కడాల బాబు నాయకులు క్రీడాకారులు పాల్గొన్నారు



# భక్తులకు సాఫీగా దర్శనం కల్పించాలి

**- మంత్రి సీతక్క**

మేకర్తి దినపత్రిక
వన దేవతల సన్నిధికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సాఫీగా దర్శనం కల్పించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా--శిశు సంక్షమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు. శనివారం మేడారం శ్రీ సమ్మక్క--సారలమ్మ వన దేవతలను మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్‌లతో కలిసి దర్శించుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని అభివృద్ధి పనులు, ఫ్లోరింగ్, క్యూ లైన్ షెడ్ల నిర్మాణాలను పరిశీలించి, పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ సెలవు దినాల్లో భక్తుల రద్దీ అధికంగా ఉంటుందని, ఎలాంటి అవాంతరాలు లేకుండా దర్శనం కలిగేలా ముందస్తు ఏర్పాట్లు చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా గద్దెల పునఃప్రారంభం జరగనున్న నేపథ్యంలో పనులను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. గద్దెల ప్రాంగణం ఆకర్షణీయంగా కనిపించేలా ఆధునిక విద్యుత్ దీపాలు అమర్చినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, ఆలయ పూజారులు, గుత్తేదారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే జిఎంఆర్ ను కలిసిన పటాన్చెరు తాసిల్దార్ హరిబాబు

మేకర్తి దినపత్రిక
పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు మండల తహసిల్దారుగా బదిలీపై వచ్చిన శ్రీ హరిబాబు గారు.. శనివారం సాయంత్రం పటాన్చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారిని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ.. వారి సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేయాలని ఎమ్మెల్యే జిఎంఆర్ సూచించారు.



# సీఎం కప్ 2025 విజయవంతం

**- క్రీడా సంఘాల సహకారం కీలకం**

మేకర్తి దినపత్రిక
తెలంగాణ రాష్ట్ర క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి చెప్పారు, ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోయే సీఎం కప్ 2025 విజయానికి క్రీడా సంఘాల సమన్వయం, సహకారం తప్పనిసరి. తెలంగాణ స్పోర్ట్స్ అథరిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో జరిగిన ఒలంపిక్ అసోసియేషన్, క్రీడా సంఘాల సమన్వయ సమావేశంలో మంత్రి శ్రీహరి మాట్లాడుతూ, గ్రామీణ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి 44 క్రీడాంశాల్లో జరగనున్న పోటీలు క్రీడా సంఘాల భాగస్వామ్యంతోనే విజయవంతం అవుతాయని తెలిపారు. చైర్మన్ శివసేనారెడ్డి మాట్లాడుతూ, గత సీఎం కప్ 2024లో క్రీడా సంఘాల సహకారం ముఖ్యమని, ఈసారి కూడా అదే ఉత్సాహంతో సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథరిటీ, ఒలంపిక్ అసోసియేషన్ అధికారులు, వివిధ క్రీడా సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జిగా వెలిచాల రాజేందర్ రావు..

- ఉత్తర్వులు జారీచేసిన పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ..
- కరీంనగర్ కాంగ్రెస్ లో నూతన ఉత్సాహం..
- రాజేందర్ రావు నియమకంపై కాంగ్రెస్ నాయకులు హర్షం..
- కరీంనగర్లో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొస్తా మున్సిపల్ కార్పొరేషన్ పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తాం ..
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కరీంనగర్ కార్పొరేషన్ గిఫ్టుగా అందిస్తాం..
- సమష్టిగా కాంగ్రెస్ విజయానికి కృషి చేస్తాం..
- తన నియమకానికి సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి మీనాక్ష నటరాజన్ పిసిసి అధ్యక్షుడుమహేష్ కుమార్ గౌడ్ మంత్రులు ఎమ్మెల్యేలకు పార్టీ పెద్దలకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు ..
- కాంగ్రెస్ పార్టీ నూతన కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు..

మేకర్తి దినపత్రిక

కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జిగా వెలిచాల రాజేందర్ రావు నియమితుల య్యారు. ఈ మేరకు శనివారం తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్ష నటరాజన్ సూచనల మేరకు పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కరీంనగర్ అసెంబ్లీ ఇన్చార్జిగా వెలిచాల రాజేందర్ రావును నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ రాజేందర్ రావుకు నియోజకవర్గ ఇన్చార్జి నియమానికి సంబంధించి లేఖను అందించారు. తన నియామకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్ష నటరాజన్ పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తంకుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ దుద్దిల్ల శ్రీధర్ బాబు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కరీంనగర్ డిసిసి అధ్యక్షుడు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మానకొండూరు



ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తో పాటు ఇతర కరీంనగర్ కాంగ్రెస్ నాయకులు, నేతలతో పాటు ప్రతి ఒక్కరికి పేరుపేరునా రాజేందర్ రావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్ రావు మాట్లాడుతూ కరీంనగర్ కాంగ్రెస్ పార్టీకి పునర్ వైభవం తీసుకొస్తానని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి పిసిసి అధ్యక్షుడు అధిష్టానం పెద్దలు తనపై అతిపెద్ద బాధ్యతను అప్పగించారని వారి నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని స్పష్టం చేశారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సైనికుడి వలె కష్టపడి పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పనిచేస్తానని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీని ప్రతి పల్లె పల్లెనా ప్రతి వార్డు వార్డునా కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తామని తెలిపారు. కరీంనగర్లో డిసిసి అధ్యక్షుడు మేడిపల్లి సత్యం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఇతర నాయకులు అందరితో కలిసి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తామని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షమ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లి కరీంనగర్ కార్పొరేషన్ పై జెండా ఎగరవేస్తామని రాజేంద్రరావు ధీమా వ్యక్తం చేశారు. రాజేందర్ రావ్ ను అసెంబ్లీ ఇన్చార్జిగా నియమించడంతో కాంగ్రెస్ పార్టీలో నూతన ఉత్సాహం నెలకొంది. రాబోయే రోజుల్లో తో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుంది. రాజేందర్ రావ్ నియామకంతో కరీంనగర్ కాంగ్రెస్ నాయకులు మాజీ కార్పొరేటర్లు మాజీ కౌన్సిలర్లు సర్పంచులు మాజీ ప్రజాప్రతినిధులు వివిధ సంఘాల నాయకులు కాంగ్రెస్ పార్టీ ముఖ్యులు వెలిచాల అభిమానులు సన్నిహితులు పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం చేశారు. కరీంనగర్లో ఇక కాంగ్రెస్ పార్టీకి తిరుగు లేదని రాబోయే రోజుల్లో రాజేందర్ రావు నాయకత్వంలో నియోజకవర్గ పరిధిలో బ్రహ్మాండంగా పార్టీ ముందుకు సాగుతుందని వారు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# ములుగు అడవి అందాలు ఆరోగ్యకర పర్యటనకు ఆహ్వానం మంత్రి సీతక్క

మేకర్తి దినపత్రిక

పట్టణాల కలుషిత వాతావరణానికి దూరంగా, పచ్చని అడవి అందాల మధ్య కుటుంబ సమేతంగా ఆహ్లాదకరంగా గడిపే పర్యటనకు ములుగు జిల్లా ఆహ్వానం పలుకుతోందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా--శిశు సంక్షమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం ఎస్.ఎస్. తాడ్వాయి మండలం పరిధిలోని జలగలంచ వాగు ప్రాంతంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పచ్చని అడవి అందాల వ్యూ పాయింట్‌ను మంత్రి సీతక్క



ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బొగత జలపాతం ఇప్పటికే వేలాది పర్యాటకులను ఆకర్షిస్తోందని తెలిపారు. గత ఏడాది పస్రా--తాడ్వాయి మధ్య జలగలంచ వద్ద బ్లాక్‌బెర్రీ ఐలాండ్, ఇటీవల తాడ్వాయి హట్స్ వద్ద సఫారీ ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. నేడు ప్రారంభించిన వ్యూ పాయింట్ ఊటీ, కొడైకెనాల్‌కు దీటుగా ప్రకృతి అందాలను అందిస్తుందని పేర్కొన్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి పర్యాటకులు కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి ములుగు ప్రకృతి అందాలను ఆస్వాదించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా రాష్ట్ర ప్రజలకు మంత్రి సీతక్క ముందస్తుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి పతంగుల పండుగగా పిల్లలు, పెద్దలు కలిసి ఆనందం పంచుకుంటారని చెప్పారు. పండుగ సందర్భంగా ప్రభుత్వం ఆధ్వర్యంలో కైట్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అయితే చైనీస్ మాంజా దారాల వాడకం వల్ల మనుషులకు, పక్షులకు ప్రాణహానీ జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలంతా చైనీస్ మాంజాను స్వచ్ఛందంగా పూర్తిగా నిషేధించి, సురక్షతమైన పతంగి దారాలనే వినియోగించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల సహకారంతోనే ప్రమాదాలను నివారించి పండుగను సురక్షతంగా జరుపుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేఖన్, డీఎఫ్‌వో రాహుల్ కిషన్ జాదవ్, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కల్యాణి, అటవీ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సనాతన ధర్మం జాతీయ స్వాభిమానం సంకల్పంతో దామెరలో సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్

- బీజేపీ కొత్తగూడెం జిల్లా ఇంచార్జ్ డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి

మేకర్తి దినపత్రిక

బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు,దామెర మండలం అధ్యక్షులు వేల్పుల రాజ్ కుమార్ ఆధ్వర్యంలో దామెర మండలం కేంద్రంలో శ్రీ దామరేశ్వరాలయంలో సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ --2026 కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఓంకార జపం మరియు ప్రత్యేక పూజల్లో బీజేపీ కొత్తగూడెం జిల్లా ఇంచార్జ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1026లో మహ్మద్ ఘజనీ సోమనాథ ఆలయాన్ని ధ్వంసం చేసినప్పటికీ, భారతీయుల సనాతన ధర్మ విశ్వాసం ఎప్పటికీ చెదరలేదని తెలిపారు.వేల సంవత్సరాల పోరాటానికి ప్రతీకగా నిలిచిన సోమనాథ మహాదేవుని ఆలయం 1951లో సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రేరణతో పునర్నిర్మించబడడం భారతదేశ ఆత్మగౌరవానికి నిదర్శనమని అన్నారు.బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు 2026 వరకు



దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ ద్వారా యువతలో,ప్రజల్లో సనాతన ధర్మంపై అవగాహన పెంచడంతో పాటు జాతీయ ఐక్యతను మరింత బలోపేతం చేయడమే లక్ష్యమని స్పష్టం చేశారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా సనాతన ధర్మం,భారతీయ సంస్కృతి పునరుజ్జీవనం పొందుతోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా దళిత మోర్చా ఉపాధ్యక్షులు వేల్పుల సుధాకర్,మండల కార్యదర్శి మెరుగు శ్రీనివాస్,శక్తి కేంద్ర ఇన్చార్జి ఎక్కలదేవి రమేష్, బూత్ అధ్యక్షులు,4వ వార్డు మెంబర్ వేల్పుల ప్రశాంత్, మాందాటి శ్రీకాంత్,బత్తుల సుమంత్,ముప్పిడి మహేందర్,కాగితాల సాయి కుమార్ తదితర బీజేపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులకు ప్రత్యేక గుర్తింపు సంఖ్య తప్పనిసరి -- కేంద్రం విజ్ఞప్తి

మేకర్తి దినపత్రిక

కేంద్ర ప్రభుత్వం రైతులకు ప్రభుత్వ పథకాల సేవలను మరింత సులభం, పారదర్శకంగా అందించడానికి డిజిటల్ నెట్‌వర్క్ 'అగ్రిస్టాక్ష (అగ్రిస్టాక్) ద్వారా ప్రతి రైతుకు ప్రత్యేక గుర్తింపు సంఖ్య (యూనిక్యూ ఫార్మర్ ×ణ) కేటాయిస్తోంది. దీని కోసం 'ఫార్మర్ రిజిస్ట్రీ' ప్రక్రియను దేశవ్యాప్తంగా చేపట్టింది. భూమి కలిగిన ప్రతి రైతు, చిన్నవాడైనా పెద్దవాడైనా, ఈ రిజిస్ట్రేషన్‌లో తప్పనిసరిగా చేరాల్సి ఉంది. పీఎం కిసాన్ వంటి పథకాల లబ్ధి పొందటానికి 2026 నుండి ఈ ఐడి అవసరం. రిజిస్ట్రేషన్ తర్వాత భూమి పత్రాలు లేదా ధృవీకరణ పత్రాలు మళ్లీ సమర్పించాల్సిన అవసరం ఉండదు. ఐడి భూమి వివరాలతో అనుసంధానించబడినందున, బ్యాంకు రుణాలు, కిసాన్ క్రెడిట్ కార్డులు (కేసీసీ) మంజూరు సులభతరం అవుతాయి. డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డిబిటి) ద్వారా డబ్బు నేరుగా రైతు ఖాతాకు చేరుతుంది. అలాగే, వాతావరణ హెచ్చరికలు, మార్కెట్ ధరలు, పంటల సలహాలు కూడా రైతు మొబైల్‌కి నేరుగా అందతాయి. రైతులు గ్రామాల్లో ఏర్పాటు చేసే ప్రత్యేక శిబిరాలు, మీసేవ కేంద్రాలు లేదా మండల వ్యవసాయ కార్యాలయాల్లో, ఎఈఓ సహాయంతో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. ఇప్పటివరకు మండలంలో 6,567 మంది రైతులు నమోదు చేసుకున్నారు, అందులో 136 మంది మీసేవ కేంద్రాల ద్వారా. గ్రామాల వారీ వివరాలు: గీసుగొండ: 706, ఎల్కుర్తి: 694, మనుగొండ: 676, మాచాపురం: 646, మొగిలిచర్ల: 488, ధర్మారం (ఓజి): 475, విశ్వనాథపురం: 462, వంచనగిరి: 461, శాయంపేట: 381, అనంతారం: 285, ఊకల్ (ఎచ్): 276, బొడ్డుచింతలపల్లి: 264, కొమ్మాల: 257, గొర్రెకుంట (సీటీ): 195, పోతరాజపల్లి: 194, రామచంద్రాపురం: 107, ఇంతవరకు నమోదు చేసుకోని రైతులు ఆలస్యం చేయకుండా దగ్గరలోని మీసేవ కేంద్రాలను లేదా



సంబంధిత క్లస్టర్ వ్యవసాయ విస్తరణాధికారి (ఎఈఓ) ని సంప్రదించి తమ యూనిక్యూ ఫార్మర్ ఐడి పొందాలి. రిజిస్ట్రేషన్ పూర్తి అయిన తర్వాతే ప్రభుత్వ సహాయం నేరుగా అందుతుందని రైతులకు కేంద్రం విజ్ఞప్తి చేసింది. పి. హరి ప్రసాద్ బాబు మండల వ్యవసాయ అధికారి, గీసుగొండ

# ఫిజికల్ ఫిట్నెస్ కాపాడుకోవాలి: ఎస్పీ

మేకర్తి దినపత్రిక



పోలీసులకు ఫిజికల్ ఫిట్నెస్ ఎంతో ముఖ్యమని, శారీరకంగా, మానసికంగా ఫిట్గా ఉండాలని ఎస్పీ పారితోష్ పంకజ్ సూచించారు. ఆర్మడ్ రిజర్వ్ పోలీసులకు ఆర్ఐ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్స్ శనివారం వీక్లీ పరేడ్ నిర్వహించారు. ఎలాంటి పరిస్థితుల్లోనైనా సమర్ధవంతంగా విధులను నిర్వహించాలన్నారు. ప్రతి రోజు యోగా, వ్యాయామం చేస్తూ ఫిజికల్ ఫిట్నెస్ ను కాపాడుకోవాలన్నారు.

# శాయంపేటలో విషాద కుటుంబాలకు అండగా అల్లం బాలకిషోర్ రెడ్డి

- మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం

మేకర్తి దినపత్రిక



గీసుగొండ మండలం శాయంపేట గ్రామంలో ఇటీవల వరుసగా చోటుచేసుకున్న విషాద ఘటనలపై అల్లం బాలకిషోర్ రెడ్డి స్పందించారు. అనారోగ్యంతో తాళ్లపెల్లి రమేష్, అల్లం దేవుడు లింగయ్య, అల్లం సుగుణ, అట్లా మల్లయ్య మృతి చెందిన విషయం తెలుసుకున్న వెంటనే ఆయన తరఫున జిల్లా నాయకులు వీరగోని రాజకుమార్, అల్లం మర్రెడ్డి మృతుల కుటుంబాలను పరామర్శించారు. కుటుంబ సభ్యుల వేదనను విని ధైర్యం చెప్పారు. ప్రతి కుటుంబానికి రూ.5 వేల చొప్పున నాలుగు కుటుంబాలకు మొత్తం రూ.20 వేల ఆర్థిక సహాయం అందజేశారు. భవిష్యత్తులోనూ కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అలాగే అనారోగ్యంతో నడవలేని స్థితిలో ఉన్న నమిండ్ల కుమారస్వామికి అవసరమైన వీల్‌చైర్‌ను ఆన్‌లైన్ ద్వారా బుక్ చేసి ఈ నెల 15లోగా అందజేస్తామని తెలిపారు. ఈ సహాయ కార్యక్రమం గ్రామ ప్రజల్లో మంచి స్పందనను పొందింది. కార్యక్రమంలో ఊకల్ సొసైటీ మాజీ చైర్మన్ మండల వీరాస్వామి, మదాసి రాంబాబు, తుప్పరి ఉదయ్, పాకనాటి మధు, డౌడు రాజేష్, శాయంపేట మాజీ సర్పంచులు దామెర నాగార్జున, రాజబోయిన రజిత, భిక్షపతి యాదవ్, మాజీ ఉపసర్పంచ్ బొమ్మగాని రాజు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు పాల్గొన్నారు. రాజకీయాలకు అతీతంగా కష్టంలో ఉన్నవారికి అండగా నిలవడం అల్లం బాలకిషోర్ రెడ్డి మానవత్వానికి నిదర్శనమని గ్రామస్తులు పేర్కొన్నారు. బాధలో ఉన్నవారికి తోడుగా ఉండే నాయకుడే నిజమైన ప్రజానాయకుడని వారు అభిప్రాయపడ్డారు.

# యూట్యూబర్ పల్లగొండ రాజశేఖర్ కుటుంబానికి సన్మానం

మేకర్తి దినపత్రిక



గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 15వ డివిజన్‌లో కాంటెస్టెడ్ కార్పొరేటర్ ఎలగొండ ప్రవీణ్ ఆధ్వర్యంలో గొర్రెకుంట గ్రామానికి చెందిన యూట్యూబర్ పల్లగొండ రాజశేఖర్ కుటుంబాన్ని శాలువాలతో సన్మానించారు. 'ట్రోల్ మిర్చి' యూట్యూబ్ ఛానల్ ద్వారా సమాజంలో నెలకొన్న సమస్యలను, మధ్యతరగతి--పేదల జీవన వాస్తవాలను సినిమాల పంచ్ డైలాగులతో మేళవిస్తూ రీల్స్ రూపొందించి ప్రజాదరణ పొందిన రాజశేఖర్ 100కే సబ్‌స్క్రైబర్స్ సాధించిన సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. రాజశేఖర్‌తో పాటు ఆయన వీడియోల్లో నటిస్తున్న తల్లిదండ్రులను కూడా అభినందించారు. భవిష్యత్తులోనూ సామాజిక బాధ్యతతో కూడిన, యువతను సన్మార్గంలో నడిపించే వీడియోలు రూపొందిస్తూ మరింత మంది ప్రేక్షకుల ఆదరణ పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంటెస్టెడ్ కార్పొరేటర్ ఎలగొండ ప్రవీణ్, మాజీ ఎంపీటీసీ పోలేపాక సుమన్, మాజీ వార్డు సభ్యులు ల్యాదల్ల నవీన్, కందుల రమేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు కట్కూరి రవి, పల్లగొండ యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సింగ్ హెూమ్ స్కానింగ్ సెంటర్లు తనిఖీ చేసిన డి ఎం హెచ్ ఓ డాక్టర్ తుకారామ్ రాథోడ్

మేకర్తి దినపత్రిక



పాల్వంచ :జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారామ్ రాథోడ్ పాల్వంచ పట్టణంలోని గణేష్ నర్సింగ్ హెూమ్, పద్మావతి స్కానింగ్ సెంటర్, శ్రీరక్ష హాస్పిటల్ స్కానింగ్ సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించడం జరిగినది.చట్ట విరుద్ధంగా స్కానింగ్లు చేసిన యెడల లింగ నిర్ధారణ నిషేధ చట్టం కింద శిక్ష అర్హులు అవుతారని ఆదేశించడం జరిగినది .కాబట్టి రిఫరల్ స్లిప్పు ఉన్నవారికి స్కానింగ్లు చేయాలని సూచించడం జరిగినది. ఆసుపత్రిని లోని వార్డులను, ఆపరేషన్ థియేటర్లను రక్త పరీక్ష కేంద్రాలను కూడా సందర్శించి వారికి తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగినది .ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో నాగలక్ష్మ, హెచ్ ఓ భద్రు, పాల్గొన్నారు.

# మేడారం జాతరలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు నిషేధం

మేకర్తి దినపత్రిక



మేడారం జాతర సందర్భంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నివారించి పర్యావరణాన్ని పరిరక్షంచాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) పిలుపునిచ్చారు. ములుగు జిల్లా ఎస్.ఎస్. తాడ్వాయి మండలంలోని మేడారం అటవీ ప్రాంతంలో ఏ.ఎస్.ఆర్ సేవా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి సీతక్క "ప్లాస్టిక్‌ను వాడకండి--పర్యావరణాన్ని పరిరక్షంచండి" అనే గోడపత్రికలు, "జాతరకు వచ్చే భక్తులు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకండి" అనే కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మేడారం జాతరకు వచ్చే భక్తులు అటవీ ప్రాంత స్వచ్ఛతను కాపాడాలని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ప్లేట్లు, గ్లాసులు, కవర్ల వినియోగాన్ని పూర్తిగా మానుకోవాలని సూచించారు. ప్లాస్టిక్‌లో వేడి ఆహారం తీసుకోవడం వల్ల జీర్ణకోశ సంబంధిత వ్యాధులు, క్యాన్సర్ వంటి అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందన్నారు. అత్యంత ప్రతిష్ఠాత్మకమైన మేడారం జాతరలో ప్లాస్టిక్ రహితంగా వ్యవహరించి గాలి, నీరు, భూమిని రక్షంచాల్సిన బాధ్యత ప్రతి భక్తుడిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ రామ్నాథ్ సుధీర్ కేకన్, డీఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, ఏ.ఎస్.ఆర్ సేవా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు ఎర్రబోయిన రాజశేఖర్, సభ్యులు రాముసేవక్, రవికాంత్, అటవీ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణలో ఆదివారం "ఓసి సింహాగర్జన" విజయవంతం చేయాలి: డా. రెంటాల కేశవరెడ్డి

మేకర్తి దినపత్రిక



హైదరాబాదు -- జేఏసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు డాక్టర్ రెంటాల కేశవరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో కేంద్ర ప్రభుత్వ చట్టబద్ధంగా కల్పించిన 10% డబ్ల్యూ-ఎస్ రిజర్వేషన్‌ను రద్దు చేయాలనే కుట్రపూరిత ప్రయత్నాలను తీవ్రంగా ఖండించారు. రెడ్డి అన్నారు, "ఏ రిజర్వేషన్ లేక చాలేళ్లుగా నష్టపోతున్న ఓసి వర్గానికి డబ్ల్యూ-ఎస్ ఒక చారిత్రాత్మక న్యాయం. దీనిని రద్దు చేయాలన్నా, బలహీనపరచాలన్నా చేసే ప్రయత్నాలు యువత, విద్యార్థుల భవిష్యత్తుపై నేరుగా దాడి." ఆగమంగా, డాక్టర్ కేశవరెడ్డి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఓసి కమిషన్ ఏర్పాటు చేయాలని, సమగ్ర అధ్యయనం జరగాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో ఓసి కార్పొరేషన్ ఉన్నప్పటికీ బడ్జెట్ కేటాయించకపోవడం, డబ్ల్యూ-ఎస్ రిజర్వేషన్‌ను బలహీనపరచే ప్రయత్నాలు ద్వంద్వ ధోరణి అని విమర్శించారు. ఈ నేపథ్యంలో, ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ గ్రౌండ్‌లో ఆదివారం నిర్వహించనున్న "ఓసి సింహాగర్జన" సభలో ఓసి వర్గం పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని డాక్టర్ రెంటాల కేశవరెడ్డి పిలుపునిచ్చారు.

## కేసుల పరిష్కారంలో మంచి సేవలు అందించినందుకు : ఎస్సై ఉమాసాగర్ కు జిల్లా జడ్జి ప్రశంసలు

మేకర్తి దినపత్రిక



జగిత్యాల జిల్లా కోర్టులో నిర్వహించిన కోర్టు - పోలీసుల సమన్వయ సమావేశంలో కేసుల పరిష్కారంలో మంచి సేవలు అందించినందుకుగాను జగిత్యాల జిల్లా రూరల్ ఎస్సై ఉమా సాగర్ ను జిల్లా ప్రధాన న్యాయమూర్తి రత్న పద్మావతి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ తో కలిసి అభినందిస్తూ ప్రశంస పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి రత్న పద్మావతి మాట్లాడుతూ విధి నిర్వహణలో నిబ్ధత క్రమశిక్షణ సమర్ధతతో పనిచేసి న్యాయప్రక్రియను వేగవంతం చేయడంలో సహకరించినందుకుగాను ఎస్సై ఉమాసాగర్ సేవలు ప్రశంసనీయమని రానున్న రోజుల్లో ఇదే స్ఫూర్తితో పని చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో డీఎస్పీ రఘు చందర్ పోలీసులు న్యాయవాదులు తదితరులు ఉన్నారు

## క్యాట్ ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన శ్రీ చైతన్య విద్యార్థులు

మేకర్తి దినపత్రిక



నర్సంపేట:ఇటీవల దేశవ్యాప్తంగా జరిగిన నాలేడ్జ్ అసెస్ మెంట్ టెస్ట్ క్యాట్ ఒలంపియాడ్ పరీక్ష ఫలితాల్లో వరంగల్ జిల్లా నర్సంపేట లోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభను చాటారు. గురువారం విడుదలైన క్యాట్ ఫలితాల్లో తమ పాఠశాల నుండి 74 మంది విద్యార్థులు జాతీయస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ అమర్నాథ్ తెలిపారు. జాతీయ స్థాయిలో 12 మంది విద్యార్థులు క్యాష్ అవార్డులు, గోల్డ్ మెడల్స్, మెరిట్ సర్టిఫికెట్లు పొందగా, 58 మంది విద్యార్థులు గోల్డ్ మెడల్ మరియు మెరిట్ సర్టిఫికెట్స్ పొందగా,4 గురు మెరిట్ సర్టిఫికెట్లు పొందారు. ఈ సందర్భంగా శుక్రవారం ప్రిన్సిపాల్ అమర్నాథ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన అభినందన సభ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య, ఏజీఎం పద్మాకర్ రెడ్డి, కోఆర్డినేటర్ తిరుమల్ రెడ్డి,డీన్ చిరంజీవి, సి ఇంచార్జీ చంద్రకాంత్ లు అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అమర్నాథ్ మాట్లాడుతూ...విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని లక్ష్యసాధన కోసం నిరంతరం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఒలింపియాడ్ ఇంచార్జీ షరీఫ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కేటీఆర్ అహంకారంగా మాట్లాడితే తరిమికొడతాం

**- తెలంగాణ ప్రజలు ఓడగోట్టిన కేటీఆర్ కు సిగ్గు రాలేదు**

**- యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం**

మేకర్తి దినపత్రిక



తెలంగాణ ప్రజలు కేటీర్ కుటుంబాన్ని టిఆర్ఎస్ పార్టీని ఓడించి ఇంట్లో కూర్చోపెట్టిన కేటీర్కు సిగ్గు రాలేదని అంకారపు మాటలు మాట్లాడితే తరిమికొడతామని పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మాదాసి శ్రీధర్ హెచ్చరించారు. శనివారం ఆత్మకూర్ మండల కేంద్రంలో నియోజకవర్గస్థాయి ఎగ్జిక్యూటివ్ మీటింగ్ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి,డిసిసి అధ్యక్షులు ఇనగాల వెంకట్రామిరెడ్డి,యూత్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆదేశాల మేరకు లోకసభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ,అలాగే సీఎం రేవంత్ రెడ్డి పై కేటీఆర్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా జాతీయ రహదారిపై పెద్ద ఎత్తున కేటీఆర్ డామ్ డామ్ అంటూ నిరసనలు తెలుపుతూ యూత్ మండల అధ్యక్షుడు తనుగుల సందీప్ అధ్యక్షతన కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. జాతీయ రహదారిపై భారీగా వాహనాలు నిలిచిపోయాయి. అనంతరం ముఖ్య అతిథిగా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి మాదాసి శ్రీధర్ పాల్గొని మాట్లాడుతూ కేటీఆర్ రాజకీయాల్లో నిలదీక్కుకోవడానికి వ్యక్తిగత దూషణాలకు దిగడం దురదృష్టకరమని ప్రజా సమస్యలపై మాట్లాడే ధైర్యం లేకనే ఇటువంటి చౌకబార్ వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో 80 శాతం సీట్లలో కాంగ్రెస్ పార్టీ గెలవటంతో కేటీర్ కు మతిభ్రమించిందని దుయ్యబట్టారు. రానున్న మున్సిపాలిటీ,ఎంపిటిసి,జడ్పిటిసి ఎన్నికలలో కూడా కాంగ్రెస్ పార్టీ అఖండ మెజార్టీ సీట్లలో గెలుస్తుందని అన్నారు. వెంటనే కేటీర్ చేసిన అహంపూరిత మాటలను వెనక్కి తీసుకుని లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ,సీఎం రేవంత్ రెడ్డికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసనను ఉధృతం చేసి కేటీఆర్ ను తరిమికొడతామని హెచ్చరించారు. ఈ యొక్క నిరసన కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సింగారపు రాజేష్,నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్లు ఎండి ఉస్మాన్ పాష,అచ్చ వర్ష, మచ్చ రాజేష్, మండలాల అధ్యక్షులు నల్ల సుధాకర్,అప్పం కుమారస్వామి, ఉపాధ్యక్షులు కొక్కరకొండ కిరణ్,సిలువేరు రాఘవ,మడిపల్లి రాజు,మంగ రాజు,సన్నీ,ఎండి ముజాహిద్,రతన్, వెంకటేష్, ప్రధాన కార్యదర్శిలు వినయ్,ప్రవీణ్,రాజేష్,శృజన్,ఖాసీం,అర్షం మురళీ కరీం,షరీఫ్, అమీర్ తదితర యూత్ కాంగ్రెస్ నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## చర్లపల్లి (ఆర్) గ్రామ సర్పంచి , అడ్వకేట్ ఎట్టెపు కనకయ్యను ఘనంగా సన్మానించిన కరీంనగర్ బార్ అసోసియేషన్

మేకర్తి దినపత్రిక



కరీంనగర్ జిల్లా గంగాధర మండలం చర్లపల్లి(ఆర్) గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన అడ్వకేట్ ఎట్టెపు కనకయ్య ను కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లింగంపల్లి నాగరాజు, ప్రధాన కార్యదర్శి కందుల అరుణ్ కుమార్ సీనియర్,జూనియర్ న్యాయవాదుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. న్యాయవాద వృత్తిలో రాణించి , న్యాయవాదుల కుటుంబం నుంచి కనకయ్య గ్రామ సర్పంచ్ గా ఎన్నిక కావడం చాలా సంతోషకరం గా ఉందని, భవిష్యత్తులో మరింత ఉన్నత మైన పదవులు చేపట్టాలని బార్ అసోసియేషన్ బాధ్యులు ఆకాంక్షంచారు . గ్రామస్తులు కనకయ్యకు ఇచ్చిన సర్పంచ్ అవకాశాన్ని నిలబెట్టుకోని , ప్రజా సేవలో న్యాయవాదుల అవసరం ఉంటే తమ సహాయ సహకారాలు ఎల్లవేళల ఉంటాయని పలువురు న్యాయవాదులు కనకయ్యకు చెప్పారు.. ఈ సందర్భంగా సర్పంచ్ , అడ్వకేట్ కనకయ్య మాట్లాడుతూ బార్ అసోసియేషన్ బాధ్యులు నాగరాజు , అరుణ్ కుమార్ , న్యాయవాదులు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

## శ్రీ భాషిత పాఠశాలలో

**- భోగి ,సంక్రాంతి, కనుమ సంబరాలు**

మేకర్తి దినపత్రిక





ఆర్మూర్ లోని శ్రీ భాషిత పాఠశాలలో భోగి, సంక్రాంతి, కనుమ పండుగల ను సంప్రదాయబద్ధంగా, గంగిరెద్దు ఆటలతో ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం పల్లె సంస్కృతి ప్రతిబింబించేలా ప్రత్యేకంగా అలంకరించబడింది. భోగి పండుగ ప్రాముఖ్యతను తెలియజేసే విధంగా భోగి మంటలు, సంప్రదాయ అలంకరణలు ఏర్పాటు చేశారు. విద్యార్థులు సంప్రదాయ వస్త్రాలు ధరించి భోగి పండుగలకు సంబంధించిన పాటలు, జానపద నృత్యాలు, ప్రదర్శించి అందరి మన్ననలు పొందారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పోలపల్లి సుందర్ మాట్లాడుతూ, భోగి, సంక్రాంతి, కనుమ పండుగ ల ద్వారా పాతదాన్ని విడిచిపెట్టి కొత్త ఆలోచనలకు స్వాగతం పలికే సందేశాన్ని విద్యార్థులకు అందించామని తెలిపారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెంపొందించడమే ఈ వేడుకల లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని భోగి వేడుకలను ఆనందోత్సాహాలతో విజయవంతంగా నిర్వహించారు.

## పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు చెల్లించాలి

**- కార్పొరేషన్లో పెండింగ్ పనులు పూర్తి చేయాలి**

**- ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలి: కాపు సీతాలక్ష్మ**

మేకర్తి దినపత్రిక



కొత్తగూడెం :కార్పొరేషన్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు చెల్లించాలని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మ కమిషనర్ సుజాతను కోరారు. శనివారం కమిషనర్ ను కలిసి వినతిపత్రం అందించారు. అనంతరం మాట్లాడుతూ ప్రతినెల 4వ తేదీ లోపు పారిశుద్ధ్య కార్మికులకు గౌరవ వేతనం చెల్లించాల్సి ఉందన్నారు. గత ప్రభుత్వంలో పురపాలక శాఖ మంత్రిగా కేటీఆర్ ఉన్నప్పుడు నాల్గవ తేదీ లోపు వేతనాలు చెల్లించామని గుర్తు చేశారు. సంక్రాంతి పండుగ, సమ్మక్క సారక్క జాతర ఉన్న నేపథ్యంలో కార్మికులకు వెంటనే జీతాలు చెల్లించాలని కోరారు. పదవ తేదీ వచ్చిన పట్టణంలోని పారిశుద్ధ్య కార్మికులకు నేటికీ గౌరవ వేతనం అందలేదని విమర్శించారు. తద్వారా పారిశుద్ధ్య కార్మికులు పనులు మానేయడంతో కొత్తగూడెం కార్పొరేషన్ మురికి కూపంగా మారుతుందని తెలిపారు. కొత్తగూడెం పట్టణంలో పెండింగ్లో ఉన్న పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలని, ప్రజా సమస్యలు పరిష్కరించాలని స్పష్టం చేశారు.

## మున్సిపల్ ఎన్నికల సమీక్ష సమావేశంలో పాల్గొన్న తాటి

మేకర్తి దినపత్రిక



హైదరాబాద్ లో ఉమ్మడి ఖమ్మం జిల్లా ముఖ్య నేతలతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరియు సిద్దిపేట శాసనసభ్యులు హరీష్ రావు,రాబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సమీక్ష సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్, హరీష్ రావు లు మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన అశ్వారావుపేట మున్సిపాలిటీని కార్యకర్తలు నాయకులు సమిష్టిగా పనిచేసి గెలిపించుకోవాలని దిశా నిర్దేశం చేశారు.. ఈ కార్యక్రమం లో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర , మాజీ మంత్రివర్యులు పువ్వాడ అజయ్ కుమార్ , మాజీ పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరావు బూర్గంపహాడ్, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర మాజీ తొలి ట్రైకార్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు మరియు ఉమ్మడి ఖమ్మం జిల్లా ముఖ్య నాయకులు పాల్గొన్నారు...

## విజ్ఞాన్ లో ఘనంగా సంక్రాంతి సంబరాలు"

మేకర్తి దినపత్రిక



మున్సిపాలిటీ పరిధి విజ్ఞాన్ విద్యానికేతన్ స్కూల్ లో శనివారం ముందస్త సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా విద్యార్థినిలకు ముగ్గులపోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం విదార్థులు గాలిపటాలతో సందడి చేశారు. ముగ్గుల పోటీలో పాల్గొన్న విద్యార్థాలను పాఠశాల కరస్పాండెంట్ ఎస్.కె ఇస్మాయిల్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కోట. పుల్లారావు, ఎస్.కె . నాజీ, శివక్రిష్ణ, ఉబ్బన పుల్లారావు, ఖమ్మంపాటి వెంకటేశ్వరరావు అనిత, నాగతంగి, నాగపద్మ, ఉమాస్వాతి, జూక్మితి, విజయ రాణి, సుజాత, విజయ లక్ష్మ, భానుప్రియ తదితరులు పాల్గొన్నారు.

## అశ్వారావుపేట మండల కేంద్రంలో తెలంగాణ గ్రామీణ వైద్యుల సంక్షమ సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**- ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే జారె**

మేకర్తి దినపత్రిక



అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అశ్వారావుపేట మండల కేంద్రంలోని లహరి గ్రాండ్ ఫంక్షన్ హాల్ నందు తెలంగాణ గ్రామీణ వైద్యుల సంక్షమ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన క్యాలెండర్‌ను వారి చేతుల మీదుగా ఆవిష్కరించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్య పరిరక్షణలో గ్రామీణ వైద్యుల సేవలు అత్యంత కీలకమైనవని ప్రశంసించారు మారుమూల గ్రామాలలో అత్యవసర సమయాల్లో ప్రజలకు తక్షణ సేవలు అందిస్తూ ప్రాణాలు కాపాడుతున్న గ్రామీణ వైద్యులు సమాజానికి చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు ప్రజలు ఆరోగ్య విషయంలో అప్రమత్తంగా ఉండాలని చిన్న సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు అలాగే వ్యక్తిగత పరిశుభ్రత పోషకాహారం ముఖ్యమైన వైద్య పరీక్షలు వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించడంలో గ్రామీణ వైద్యులు మరింత ముందుండాలని కోరారు ప్రభుత్వం ప్రజారోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవల బలోపేతానికి అవసరమైన సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ వైద్యుల సంక్షమ సంఘం నాయకులు గ్రామీణ వైద్యులు ప్రజాప్రతినిధులు ముఖ్య నాయకులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# క్రీడలతో పల్లె నుంచి ప్రపంచ స్థాయి వరకు గుర్తింపు పొందవచ్చు

– వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి



నమస్తే ఇందూర్ పెబ్బేర్ జనవరి 10
క్రీడలతో పల్లె నుంచి ప్రపంచ స్థాయి గుర్తింపును పొందవచ్చునని, యువతి, యువకులు, విద్యార్థులు ఉన్నత విద్యతోపాటు క్రీడలపై ప్రత్యేక దృష్టి సారించి రానించాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు. శనివారం పెద్దమందడి మండల కేంద్రంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గ్రామ క్రీడాకారుడు స్వర్గీయ పవన్ కుమార్ జ్ఞాపకార్థం నిర్వహించే జిల్లాస్థాయి క్రికెట్ క్రీడా పోటీలను వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, గ్రామీణ స్థాయిలో నిర్వహించే ఇలాంటి క్రీడా పోటీలతో యువకుల మధ్య స్నేహభావం పెంపొందుతోందని, దాంతోపాటు దేహదారుద్యం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. క్రికెట్ క్రీడా ఆడుతూనే నాగర్ కర్నూల్ లోని క్రికెట్ మైదానంలో కుప్పకూలి అక్కడే మృతి చెందిన క్రికెట్ క్రీడాకారుడు స్వర్గీయ పవన్ కుమార్ జ్ఞాపకార్థం ఈ క్రీడలు నిర్వహించే నిర్వాహకులకు ఆయన అభినందనలు తెలియజేశారు. ఈ క్రీడను నిర్వహించేందుకు సహకరించిన యువకులకు గ్రామ గ్రామ పెద్దలను సైతం ఎమ్మెల్యే అభినందించారు. క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించాలని జన్మనిచ్చిన గ్రామానికి కన్న తల్లిదండ్రులకు యువకులు మంచి పేరు తీసుకురావాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఆయన క్రికెట్ ఆట ఆడి పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంగా రవి, జిల్లా యూత్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, మాజీ సర్పంచ్ వెంకటస్వామి, మాజీ జెడ్పీటిసి వెంకటస్వామి, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సత్య రెడ్డి, మణిగిల్ల మాజీ సర్పంచ్ కొండా రవీందర్ రెడ్డి, పెద్దమందడి మాజీ ఉపసర్పంచ్ జావేద్, న్యాయవాది త్రినాథ్, రాఘవేందర్, నాయకులు నరేష్ పలువురు నాయకులు, కార్యకర్తలు యువకులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

# సంక్రాంతి ముందస్తు సంబరాలలో బహుమతులు అందిస్తున్న ప్రతిభా విద్యాసంస్థల చైర్మన్ లక్కినేని ప్రసాద్ .

– ప్రతిభలో ఘనంగా సంక్రాంతి

మేకర్తి దినపత్రిక
పట్టణములోని చంద్రుపట్ల రోడ్డులో గల ప్రతిభ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో ప్రతిభ విద్యాసంస్థల చైర్మన్ లక్కినేని ప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం సంక్రాతి సంబరాలు అత్యంత ఘనంగా జరిగాయి. పాఠశాల లో ఏర్పాటు చేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు సంక్రాతి ని ప్రతింబించే బోగి మంటలు, బోగిపళ్ళు, గోబ్బెమ్మలు, హరిదాసులు, రంగవల్లులు, సోదేమ్మ వేశాధారణలు ప్రత్యేక ఆకర్షణలుగా ఆకట్టుకున్నాయి. ప్రతిభ విద్య సంస్థల చైర్మన్ లక్కినేని ప్రసాద్ విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సంక్రాంతి పండగ దేశవ్యాప్తంగా కుటుంబ సభ్యులు తమ బంధువులు అందరితో కలిసి సంతోషభరితమైన వాతావరణంలో సాంప్రదాయ బద్ధంగా జరుపుకుంటారని తెలిపారు. సంప్రదాయబద్ధమైన ఏ అంశమైన రాబోయే తరాలకు ఉన్నతమైన ఆరోగ్యాన్ని, మంచి ఆలోచన శక్తీ ని అందిస్తాయని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించిన ఆయా పోటీలలో ప్రతిభ కనపరిచిన వారికీ బహుమతులు ఆయన చేతుల మీదుగా అందచేశారు. విద్యార్థిని విద్యార్థులకు అధ్యాపక



బృందానికి ఈ సందర్భంగా సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రతిభా విద్యాసంస్థల కరస్పాండెంట్ మాజీ జడ్పీటిసి డాక్టర్ లక్కినేని రఘు బహుమతులు గెలుచుకున్న చిన్నారులను అభినందించారు. మన దేశ సాంస్కృతి సాంప్రదాయాలను మనం కాపాడుకుంటూ భావితరాలకు అందించాలని, ఈ సంక్రాంతి పర్వదినాన్ని ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా జరుపుకోవాలని అన్నారు. చిన్నారులకు అధ్యాపక బృందానికి ఆయన సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ కార్యక్రమం లో ప్రతిభా విద్యాసంస్థల కరస్పాండెంట్ లక్కినేని రఘు, చైర్మన్ లక్కినేని ప్రసాద్ , ప్రిన్సిపాల్ మేకల శ్రీనివాసరావు, అధ్యాపక బృందం, అధ్యాపకేతర బృందం, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# పోలీసులు ప్రజలతో మమేకం కావాలి : సైబర్ నేరాల నివారణ పై ప్రజలకు అవగాహన కల్పించాలి : జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్

మేకర్తి దినపత్రిక
పోలీసులు ప్రజలతో మమేకం కావాలని సైబర్ నేరాల నివారణ పై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ అన్నారు శనివారం జగిత్యాల జిల్లా కోరుట్ల పోలీస్ స్టేషన్లో తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ మాట్లాడుతూ స్టేషన్లో పెండింగ్ లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించాలని నేరాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులు సూచించారు స్టేషన్లో ఉన్న కేసులకు సంబంధించిన రికార్డులను పరిశీలించి రికార్డుల నిర్వహణపై తగిన సూచనలు చేశారు విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారిస్తూ స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరసు



సందర్శించాలని గ్రామంలోని ప్రజలతో పోలీసులు మరింత దగ్గర కావాలని రాబోయే మున్సిపల్ ఎన్నికలకు పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉండాలని తెలిపారు ప్రజలతో పోలీసులు మమేకమై ఫ్రెండ్షిప్ గా ఉంటూ మరింత సత్సంబంధాలు పెంచు కోవాలని ప్రజలకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించాలని ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా గంజాయి డ్రగ్స్ మాదకద్రవ్యాలకు అలవాటు కాకుండా యువకులకు అవగాహన కల్పించాలని రోడ్డు ప్రమాదాల నివారణపై ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సంక్రాంతి పండుగ సందర్భంగా దొంగతనాల నివారణకు పటిష్ట పెట్రోలింగ్ చేయాలని సంక్రాంతి పండుగ సందర్భంగా చాలా మంది స్వగ్రామాలకు వెళ్లడం వల్ల ఇండ్లు ఖాళీగా ఉండే అవకాశం ఉన్నందున దొంగలు ఈ అవకాశాన్ని తమకు అనుకూలంగా మనసుకునే అవకాశం ఉన్నందున పటిష్టమైన పెట్రోలింగ్ నిర్వహించి దొంగతనాలు జరగకుండా చూడాలని ఎస్పీ అధికారులు ఆదేశించారు ఈ కార్యక్రమంలో డీఎస్పీ రాములు కోరుట్ల మెట్పల్లి సిఐలు సురేష్ అనిల్ కుమార్ లు ఎస్సై చిరంజీవి పోలీసులు ఉన్నారు

# టాటా రతన్ సేవా స్ఫూర్తితో ముందుకు సాగుతున్న టాటా ఏఐఏ

వృద్ధులు-వికలాంగుల ఆశ్రమానికి బైక్ ర్యాలీ, దుప్పట్లు-దుస్తుల పంపిణీ

మేకర్తి దినపత్రిక
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో టాటా రతన్ చేసిన సేవలు ప్రతి ఒక్కరికి ఆదర్శం అని మరోసారి చాటిచెప్పింది టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ. కొత్తగూడెం టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ బ్రాంచ్ మేనేజర్ జక్కుల సతీష్ ఆధ్వర్యంలో ఈరోజు గణేష్ టెంపుల్ పరిధిలోని మెయిన్ బ్రాంచ్ నుంచి హెడ్ ఆఫీస్ పరిధిలో ఉన్న బర్మా క్యాంప్ లోని శ్రీ జ్యోతి వృద్ధులు మరియు వికలాంగుల అనాథశ్రమం వరకు ద్విచక్ర వాహనాలపై భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా టాటా రతన్ సమాజ సేవలు, మానవత్వ విలువలు గురించి ప్రజలకు వివరిస్తూ ఆశ్రమం వరకు ర్యాలీ కొనసాగింది. అనంతరం శీతాకాలంలో చలితో ఇబ్బంది పడుతున్న వృద్ధులు, వికలాంగులకు దుప్పట్లు (రగ్గలు) మరియు దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం ఆశ్రమంలోని వృద్ధులు, వికలాంగుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న టాటా ఏఐఏ బ్రాంచ్ మేనేజర్ జక్కుల సతీష్ మాట్లాడుతూ,"మీకు ఆరోగ్య పరంగా ఏ సమస్య వచ్చినా తక్షణమే మేము అండగా ఉంటాం"అని భరోసా ఇచ్చారు. ఇదే సందర్భంగా వృద్ధుల ఆరోగ్య సంరక్షణ కోసం ప్రతి నెల రూ. 2000 చొప్పున తాను ఉన్నంతవరకు అందజేస్తానని జక్కుల సతీష్ ప్రకటించారు. అలాగే లీగల్ అడ్వైజర్ కొచ్చర్ల కమల రాణి మాట్లాడుతూ, వృద్ధుల ఆరోగ్య అవసరాల కోసం ప్రతి నెల రూ. 1000 అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొర్ర రాములు,జరుపుల సుధాకర్, కొచ్చెర్ల



కమలారాణి,శివప్రసాద్, మహేష్ వాంకుడోత్,దేవరం జాడి సుమన్ నాగేంద్ర రెడ్డి,విజయ్ కావేటి వాంకుడోత్ సురేష్ అడపా దివ్య శివలీలా వరాల వీరన్న ఈ కార్యక్రమం సేవాభావం, మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచిందని స్థానికులు అభినందనలు తెలిపారు.

# తెలంగాణ రైతు సంఘం కామారెడ్డి జిల్లా నూతన కార్యవర్గం ఏర్పాటు..

-అధ్యక్షుడి గా దొడ్లి మోహన్

మేకర్తి దినపత్రిక

తెలంగాణ రైతు సంఘం కామారెడ్డి జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నూతన అధ్యక్షుడు గా ఎన్నికైన దొడ్లి మోహన్ తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా పి దశరథ్, ఉపాధ్యక్షుడు గా మోతి రామ్ నాయక్, సురేష్ గౌండ, నర్సింలు, సహకార దర్శులుగా ఉప్పల సాయిలు, మధు, బన్సీలాల్ తోపాటు 12 మంది సభ్యులుగాను ఎన్నుకోవడం జరిగిందన్నారు. రైతుల పక్షన పోరాటాలు చేసి రైతులకు న్యాయం జరిగేలా కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కమిటీ రాబోయే మూడు సంవత్సరాల వరకు కొనసాగుతుందని ఉపాధ్యక్షుడు మోతి రామ్ నాయక్ తెలిపారు.

# నూతన ఆటో యూనియన్ ఏర్పాటు

మేకర్తి దినపత్రిక



యూనియన్లు ఐక్యమత్యానికి చిహ్నాలని ఐక్యమత్యమే మహాబలమని ఐక్యమత్యంతో ఏదైనా మంచి పని సాధించవచ్చునని శ్రీ లక్ష్మనరసింహస్వామి కాలనీ ఫేస్ వన్ అధ్యక్షులు శ్రీకాంత్ చారి తెలిపారు. శ్రీ లక్ష్మనరసింహస్వామి కాలనీ ఫేస్ వన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో “ఐక్యమత్యం ఆటో యూనియను ను నూతనంగా శనివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షుడు శ్రీకాంత్ చారి మాట్లాడుతూ కాలనీవాసుల భద్రత సౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని ఈ ఐక్యమత్యం ఆటో యూనియన్ ప్రారంభించామని ఈ యూనియన్ ద్వారా ఆటో కార్మికుల భద్రతతో పాటు స్వయం ఉపాధి కింద ఆటోలు నడపడం స్వాభిమానానికి తద్వారా స్వయం ఉపాధికి ఐక్యమత్యానికి చిహ్నాలని పేర్కొన్నారు. ఇంగ్లీషులో సామెత చెప్పినట్టు డిగ్నిటీ ఆఫ్ లేబర్ కు చిహ్నంగా శ్రమ జీవనంగా అది శ్రామిక శక్తికి నిదర్శనం గా నిలుస్తుంది అన్నారు. లక్ష్మ నరసింహస్వామి కాలనీ నుండి రవాణా కోసం ఆటో యూనియన్ గుర్తుగా స్టిక్కర్ ఉన్న ఆటోలలో ప్రయాణించాలని తద్వారా భద్రతతో పాటు జవాబు దారితనం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ గౌరవ అధ్యక్షులు మంద లక్ష్మనారాయణ పాల్గొని మాట్లాడుతూ క్రమశిక్షణకు మారుపేరు ఐక్యమత్యం ఆటో యూనియన్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ మకర రవి ,ఆటో యూనియన్ అధ్యక్షుడు కృపవరం ,వర్కింగ్ ప్రెసిడెంట్ రంగుల హరికృష్ణ, ఉపాధ్యక్షులు రంగుల శంకర్, కొండ్రాతి నరేష్, సంతోష్ కుమార్, రఘు, నగేష్, సుజాత, జ్యోతి, చంద్రయ్య, సతీష్ యాదవ్ బసవరాజ్, వెంకటేష్ ,నాగరాజు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పాడి పంటల పండుగ, సంక్రాంతి పండుగ

మోడ్రన్ ఇఖ్రా పాఠశాలలో ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు

మేకర్తి దినపత్రిక




కొత్తగూడెం :సంక్రాంతి ధర్మిక పండుగ కాదని, పాడి పంటల పండుగ, రైతుల పండుగ అని కులమతాలకు అతీతంగా మనందరి పండుగ అని స్థానిక భద్రాద్రి కొత్త గూడెం జిల్లా రామవరం లోని సుభాష్ చంద్రబోస్ నగర్ లోని. మోడ్రన్ ఇఖ్రా స్కూల్ కరస్పాండెంట్ షేక్ అబ్దుల్ బాసిత్ అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ రైతే దేశానికి వెన్నెముక అని, అన్న ప్రదాత అని అలాంటి రైతులు పంట చేతికి వచ్చాకా ఆ పై వాడికి కృతజ్ఞతలు తెలిజేస్తూ జరుపుకునే పండుగ సంక్రాంతి అని అన్నారు. రైతులు సంతోషం గా ఉంటేనే మనమంతా సుఖసంతోషాలతో ఉంటామని , అలాంటి రైతన్నల పండుగ సంక్రాంతి కులమతాలకు అతీతంగా గౌరవించాలి కోరారు. మన సంతోష సమయంలో మనకు అన్నం పెట్టే రైతన్నను జ్ఞాపకం చేసుకోవాలని, వీలైతే ఒక్కరి కన్న సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తెలుగు ఇంగ్లీషు హిందీ భాషల్లో రైతు గొప్పదనాన్ని, పండుగ విశిష్టత లను, తెలుపుతూ చేసిన ప్రసంగాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రధాన అధ్యాపకురాలు పర్వీన్ సుల్తానా, ఉపాధ్యాయురాళ్ళు లక్ష్మ ప్రసన్న, నీలా, అనితా,సరస్వతీ శిరీషా నసరత్ ,నాజియా, సల్మా, జేఫీషా, లతీఫా, ఖాజా. తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన కుటుంబాలు ఆర్థికంగా సామాజికంగా ఎదగాలంటే విద్యే ప్రధాన ఆయుధం ఎమ్మెల్యే జారె

మేకర్తి దినపత్రిక

– పూసుకుంట కట్కూరు గ్రామాల్లో హలో శుభోదయం



ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఈరోజు ఉదయం దమ్మపేట మండలంలోని మారుమూల అటవీ గిరిజన ప్రాంతమైన పూసుకుంట కట్కూరు గ్రామాలలో కొండరెడ్డి గిరిజనులు నివసించే ప్రాంతాల్లో హలో శుభోదయం కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామస్తులను ప్రత్యక్షంగా కలుసుకుని వారి సమస్యలను విని తెలుసుకున్నారు అలాగే ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షమ పథకాల వివరాలను ప్రజలకు వివరించి ప్రతి అర్హుడు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఈ రెండు గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి పనులు మౌలిక సదుపాయాలు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు ప్రత్యేకంగా కొండరెడ్డి గిరిజనుల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న ప్రత్యేక పథకాలను ప్రజలకు వివరించారు గిరిజన కుటుంబాలు ఆర్థికంగా సామాజికంగా ఎదగాలంటే విద్యే ప్రధాన ఆయుధమని అందుకే పిల్లలను తప్పనిసరిగా చదివించాలన్నారు విద్యతోనే మంచి భవిష్యత్తు గౌరవప్రదమైన జీవితం సాధ్యమవుతుందని తెలిపారు అలాగే గ్రామస్తులు చైతన్యవంతులుగా మారి ప్రభుత్వంతో కలిసి అభివృద్ధి ప్రయాణంలో భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు.

# ఉప్పరపల్లి యామాద్రి కుంట చెరువుకు పొంచి ఉన్న ముప్పు

**- కట్టకు పడ్డ బుంగ.. నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న అధికారులు!**
**- గ్రామస్తుల గుండెల్లో గుబులు.. ఏ క్షణమైనా కట్టకు ప్రమాదం!**

మేకర్తి దినపత్రిక



చెన్నారావుపేట మండలంలోని ఉప్పరపల్లి గ్రామ యమాద్రి కుంట చెరువు కట్ట ఇప్పుడు ఒక 'టైమ్ బాంబు'లా మారింది! లిఫ్ట్ పక్కనే ఉన్న ఈత చెట్టు వద్ద పడ్డ భారీ బుంగ కట్ట పునాదులను కదిలిస్తోంది.బుంగ గుండా నీరు ఉధృతంగా ప్రవహిస్తూ మట్టిని కరిగించేస్తుంటే,మరోవైపు కెనాల్ నీరు వచ్చి చేరుతుండటంతో చెరువు నిండు కుండలా మారుతోంది.నీటి మట్టం పెరిగితే ప్రవాహ వేగానికి కట్ట తెగిపోవడం ఖాయమని, అదే జరిగితే భారీ నష్టం జరుగుతుందని పలువురు గ్రామస్తులు రైతులు పేర్కొంటున్నారు.ఈ ప్రమాదం గురించి స్థానిక సర్పంచ్‌కు, ఇరిగేషన్ ఏఈ కి మొరపెట్టుకున్నా.. వారిలో కనీస స్పందన లేకపోవడం గమనార్హం. "కట్ట తెగి పరిసర ప్రాంతాలు మునిగిపోయాక వస్తారా?" అంటూ గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అధికారుల అలసత్వం వల్ల అన్నదాతల కష్టం, వారి భవిష్యత్తు అంధకారమయ్యేలా కనిపిస్తోంది.తక్షణం మేల్కోకపోతే విధ్వంసమే! ప్రమాదం ముంచుకొస్తున్నా ఉన్నతాధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని, యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టకపోతే భారీ నష్టం తప్పదని ఉప్పరపల్లి గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# కరంటోళ్ల ఆధ్వర్యంలో ప్రజా బాట

మేకర్తి దినపత్రిక




చెన్నారావుపేట మండలం, కోనాపురం గ్రామంలో శనివారం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రజా బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యుత్ ప్రమాదాల నివారణకు పాటించాల్సిన జాగ్రత్తలు ప్రజలకు వివరించారు. విద్యుత్ బిల్లు డిజిటల్ చెల్లింపులపై అవగాహన కల్పించి గ్రామంలో ప్రజల నుండి వచ్చిన విద్యుత్ సమస్యలను పరిష్కరించారు. గ్రామంలో విద్యుత్ తీగలకు తగిలి ఉన్న చెట్ల కొమ్మలను తొలగించారు.ఈ సందర్భంగా ఏఈ సంపత్ మాట్లాడుతూ.. ఎలాంటి విద్యుత్ సమస్యలున్న తమ దృష్టికి తీసుకురావాలని, విద్యుత్ మరమ్మత్తు పనులు విద్యుత్ శాఖ అధికారులకు తెలవకుండా తమ సొంతంగా ఎలాంటి పనులు చేయకూడదని, ప్రజలకు నాణ్యమైన విద్యుత్ ను అందిస్తామని తెలిపారు.సర్పంచ్ మైదం రాకేష్ మాట్లాడుతూ.. విద్యుత్ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా బాట కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని, గ్రామస్తులు మరి ముఖ్యంగా రైతులు ఇలాంటి కార్యక్రమాలను సద్వినియోపరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏడి శ్రీధర్, ఎస్ ఎల్ ఐ కొమ్మాలు, లైన్ ఇన్స్పెక్టర్ వెంకన్న, లైన్మెన్ రామచందర్, ఏఎల్ఎం మహేష్, శ్రీనివాస్, శీలం రాజు, బుచ్చిబాబు, ఉప సర్పంచ్ నరసింహారావులు, వార్డు మెంబర్ రాజు, శ్రీకాంత్, ఆవుల రాములు,శేఖర్, లింగమూర్తి, దేవేందర్, శ్రీను, రవి, గ్రామస్తులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా ఎన్నికైన సర్పంచులు అధికారులు సమన్వయంతో పనిచేస్తేనే గ్రామాల అభివృద్ధి విజయవంతం అవుతుంది ఎమ్మెల్యే జారె

మేకర్తి దినపత్రిక



ఎమ్మెల్యే జారె ఆదినారాయణ దమ్మపేట మండల కేంద్రంలో జరుగుతున్న సెంటర్ లైటింగ్ పనులను పరిశీలించారు ప్రజలకు మరింత సౌకర్యంగా ఉండేందుకు సెంట్రల్ లైటింగ్ పనులు నాణ్యతతో వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు అదేవిధంగా ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికలలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ పగడాల రమాదేవి ఆధ్వర్యంలో గ్రామంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను ఎమ్మెల్యే పరిశీలించారు గ్రామాభివృద్ధిలో ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ప్రజలకు ఉపయోగపడే పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు అనంతరం బాలరాజుగూడెం గ్రామంలో కీసరి కిరణ్ ప్రమీల దంపతుల కుమార్తె నాగచైత్ర నూతన వస్త్రాలంకరణ వేడుకలో ఎమ్మెల్యే పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# జనసేన రాష్ట్ర ఇంచార్జ్, కార్యదర్శిని కలిసిన జుక్కల్ నియోజకవర్గ యువ నాయకులు చింతల్ సుభాష్..

మేకర్తి దినపత్రిక

కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం జనసేన పార్టీ తెలంగాణ ఇంచార్జ్ శంకర్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి రవి లను జుక్కల్ నియోజకవర్గ యువ నాయకులు చింతల్ సుభాష్ శనివారం హైదరాబాద్ లోని జనసేన పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో జనసేన నుండి పోటీ చేసే వారికి జనసేన పార్టీ భీ ఫామ్ ఇవ్వాలని కోరారు. చాలామంది యువకులు జనసేన పార్టీ నుండి పోటీకి సిద్ధంగా ఉన్నారని, అవకాశం ఇస్తే పోటీ చేస్తారని పేర్కొన్నారు. ఇందులో భాగంగా వారు సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు.

# నేరాల నివారణ సాధ్యం: జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ ఐపీఎస్

**- ప్రజల సహకారంతోనే నేరాల నివారణ సాధ్యం: జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ ఐపీఎస్**
**- సంక్రాంతి పండుగకు ఊర్లకు వెళ్లే వారు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి**
**- అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వండి**

మేకర్తి దినపత్రిక

సంక్రాంతి పండగ దృష్ట్యా చాలా మంది ప్రయాణాలు చేస్తుంటారు ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు ఊళ్లకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జగిత్యాల జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు.ఊరికి వెళ్లే వారు ఇంట్లో ఉన్న నగదు, బంగారు ఆభరణాలు విలువైన వస్తువులను తమ వెంట లేదా బ్యాంకు లాకర్ లో అయినా దాచి పెట్టుకోవాలని సూచించారు. చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని, ప్రజలను అప్రమత్తం చేస్తున్నాం అని రాత్రి వేళల్లో గస్తీ ని ముమ్మరశీ చేశామని ఈ విషయంలో జిల్లా పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోని పోలీసు వారికి సహకరించాలని కోరారు.దొంగతనాలు దృష్ట్యా పోలీస్ శాఖ వారి పలు సూచనలు ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం బయటకు కనిపించకుండా పరదా కప్పి ఉంచాలి. మెయిన్ డోర్ లోపల నుంచి లాక్ చేసి.. పక్క డోర్లకు తాళం వేయడం మంచిది. ఊరు వెళ్లేముందు ఇంట్లో బంగారు, వెండి, డబ్బు వంటి విలువైన వస్తువులను



బీరువాలో పెట్టకూడదు. బ్యాక్ లాకర్లలో దాచుకోవడం మంచిది. విలువైన వస్తువులు, వ్యక్తిగత ఆర్థిక విషయాల సమాచారాన్ని ఇతరులతో పంచుకోవద్దు. బీరువా తాళాలు ఇంట్లో కప్ బోర్డులు లేదా ఇతర ప్రదేశాలలో ఉంచకూడదు. ఊరు వెళితే ఇంటి పక్కనవారికి, సంబంధిత పోలీసులకు సమాచారం అందించడం ద్వారా రాత్రి సమయాల్లో గస్తీ తిరగడానికి వచ్చినప్పుడు ఇంటి పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తారు. రాత్రి సమయంలో ఏదైనా ఒక రూమ్ లో లైట్ వెలుగుతూనే ఉండేలా ఆన్ చేసి ఉంచాలి. అనుమానిత లేదా కొత్త వ్యక్తులు ఇంటి చుట్టూ తిరగడం కనిపిస్తే వెంటనే 100 కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వండి. మీ మొబైల్ కి నోటిఫికేషన్ వచ్చేలా.. ఇంటికి సీసీ కెమెరా అమర్చుకోవాలి. ఇంటి బయట నాలుగు దిక్కులు కవర్ అయ్యేలా కెమెరాలు అమార్చుకోవాలి. చుట్టుప్రక్కల వారిని తమ ఇంటిని కనిపెట్టి ఉండమని చెప్పి వెళ్లడం, ఇంటికి సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకోవాలి. ఇంట్లో ఎవరైనా మహిళలు, వృద్ధులు వద్దకు అపరిచితులు సమాచారం కావాలంటూ వస్తే నమ్మవద్దని చెప్పాలి.

# భారత దేశ ఆత్మ గౌరవానికి ప్రతీక సోమనాథ్ దేవాలయం.

**- ఆలయాలు లౌకికతకు ప్రతీకలు.**
**- జవహర్ నగర్ బిజెపి పశ్చిమ శాఖ అధ్యక్షులు కమలాకర్.**

మేకర్తి దినపత్రిక



భారత దేశ ఆత్మగౌరవానికి సౌభ్రాతృత్వానికి లౌకికతకు, సోమనాథ్ దేవాలయం ప్రతీక అని జవహర్ నగర్ పశ్చిమ శాఖ అధ్యక్షుడు కలికోట కమలాకర్ అన్నారు. మేడ్చల్ జిల్లా బిజెపి అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్ సూచన మేరకు జవహర్ నగర్ బిజెపి పశ్చిమ శాఖ అధ్యక్షుడు కలికోట కమలాకర్ ఆధ్వర్యంలో శనివారం జవహర్ నగర్ స్థానిక శివాలయంలో అభిషేకంతో పాటు శివాలయంలో శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమలాకర్ మాట్లాడుతూ, స్వాతంత్రం సిద్ధించిన తర్వాత సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆధ్వర్యంలో సోమనాథ్ దేవాలయాన్ని పునరుద్ధరించారని 1951 మే 11న అప్పటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ సమక్షంలో ప్రాణ ప్రతిష్ట జరిగిందని ఆ పునరుద్ధరణ జరిగి 2026 నాటికి 75 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆలయాలలో అభిషేకాలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నామని ఇవి సర్వ మానవ సౌభ్రాతృత్వానికి ప్రతీకలని పేర్కొన్నారు. భారతదేశం సర్వసత్తాక, గణతంత్ర, లౌకిక దేశమని దేశంలో ప్రజలంతా సోదర భావంతో ఐక్యమత్యంతో మెలుగుతున్నారని భారతదేశం ఒక వెలుగు వెలుగుతున్న గొప్ప శక్తి అని, భారతీయులు ప్రపంచంలోనే, గుణంలో, సేవాభావంలో శక్తివంతులని తెలిపారు".భారత ప్రధాని నరేంద్ర మోడీ తెలిపినట్లు "సోమనాథ్ ఒక దేవాలయం మాత్రమే కాదని అది భారతదేశం యొక్క ఆత్మ గౌరవ ప్రతీక" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు సంతోష్ గుప్తా, మహేందర్ యాదవ్, కుర్ర పుణ్యరాజు మరాటి బాబు, లిఖిత యాదవ్, మాధవి ,చంద్రమౌళి, రామ్ నాయక్, వేపుల సన్నీ, రాజు, శ్రవణ్ కుమార్, రాఘవేంద్ర చారి, లక్ష్మరెడ్డి, భవాని, ఝాన్సీ, సంజీవ్ గౌడ్, శివ ప్రసాద్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గిరిజన కుటుంబాలు ఆర్థికంగా సామాజికంగా ఎదగాలంటే విద్యే ప్రధాన ఆయుధం - ఎమ్మెల్యే జారె

**- పూసుకుంట కట్కూరు గ్రామాల్లో హలో శుభోదయం**

మేకర్తి దినపత్రిక



అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఉదయం దమ్మపేట మండలంలోని మారుమూల అటవీ గిరిజన ప్రాంతమైన పూసుకుంట కట్కూరు గ్రామాలలో కొండరెడ్డి గిరిజనులు నివసించే ప్రాంతాల్లో హలో శుభోదయం కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామస్తులను ప్రత్యక్షంగా కలుసుకుని వారి సమస్యలను విని తెలుసుకున్నారు అలాగే ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షమ పథకాల వివరాలను ప్రజలకు వివరించి ప్రతి అర్హుడు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఈ రెండు గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి పనులు మౌలిక సదుపాయాలు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు ప్రత్యేకంగా కొండరెడ్డి గిరిజనుల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న ప్రత్యేక పథకాలను ప్రజలకు వివరించారు గిరిజన కుటుంబాలు ఆర్థికంగా సామాజికంగా ఎదగాలంటే విద్యే ప్రధాన ఆయుధమని అందుకే పిల్లలను తప్పనిసరిగా చదివించాలన్నారు విద్యతోనే మంచి భవిష్యత్తు గౌరవప్రదమైన జీవితం సాధ్యమవుతుందని తెలిపారు అలాగే గ్రామస్తులు చైతన్యవంతులుగా మారి ప్రభుత్వంతో కలిసి అభివృద్ధి ప్రయాణంలో భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు.

# పునరావాసం కోసం పూలతో దరఖాస్తులు ఇచ్చిన గ్రామస్తులు

**- రెండో విడతలో పూలతో దరఖాస్తులు సమర్పించిన గ్రామస్తులు**

మేకర్తి దినపత్రిక

నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం లోని అభయారణ్యం లో ఉన్న గ్రామాలను మైదాన ప్రాంతాలకు తరలించేందుకు అటవీ శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛంద పునరావాసం కల్పిస్తున్నారు. ఇందులో భాగంగా వట్వవర్లపల్లి లో మొదటి విడతలో 671 మంది డిఎఫ్ఓ రేవంత్ చంద్ర ఆదేశం మేరకు ఆదివారం అటవీ శాఖ, గ్రామ పునరావాస కమిటీ ఆధ్వర్యంలో రెండో విడతలో పునరావాసం కోరుకుంటున్న వారి నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అందులో భాగంగా గ్రామానికి చెందిన కార్నాటి శ్రీనివాస్, మండ్లి అంజయ్య, మండ్లి భరత్, చిగుర్ల శివ కుమార్, బండ శ్రీనివాసులు, వారి పునరావాస ధరఖాస్తులను పువ్వుల్లో అటవీ శాఖ ఎఫ్.బివో లు తేజశ్రీ, శ్వేత లకు సమర్పించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ తమకు కొంత అవగాహన లేక ముందుకు రాలేదని, సార్లపల్లి కడిచింతబైలు,



తాటిగుండాల, కోల్లంపెంట గ్రామాల వారికి చెక్కులు ఇచ్చేందుకు బ్యాంక్ అధికారులు ఖాతాలు తెరవడంతో తమకు నమ్మకం కలిగింది అన్నారు. అటవీశాఖ తరుపున 5 ఎకరాల వ్యవసాయ భూమి, 250 గజాల స్థలంలో రెండు పడక గదుల ఇంటి నిర్మాణం చేసి మౌలిక వసతులు కల్పిస్తున్నందున్న తాము స్వచ్ఛందంగా పునరావాసం కోరుకుంటున్నామని అన్నారు. ఈ ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులను, పునరావాస కమిటీ సభ్యులను కోరారు. కార్యక్రమంలో సంయుక్త పునరావాస గ్రామాల కమిటీ అధ్యక్షులు సాయిబాబు, వార్డు సభ్యులు వెంకటపతి, శివ కుమార్, సభ్యులు కరీం, సాధిక్, బురాన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్కు సన్మానం

మేకర్తి దినపత్రిక

తెలంగాణ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియెన్ రాష్ట్ర అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనివాసు గంభీరావుపేట మండల ఎఅసోసియేషన్ అధ్యక్షులు చిత వెంకటేశం ఆధ్వర్యంలో సభ్యులు శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ను కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఈరవేని సంజీవ్, కోశాధికారి కోటగిరి రాజేష్. సభ్యులు పందిరి శ్రీనివాస్, సత్యనారాయణ, మారుతి, బాలకిషన్, సరేందర్, పర్శరాములు. భాస్కర్, మల్లేష్, జగదీశ్వర్, నాగరాజు తదితరులు

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com